fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 16
Issue 2
ఫిబ్రవరి 2026

మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి

1 పేతురు 1:15

## పరిశుద్ధంగా ఉండుటకు పిలువబడ్డాము



# ప్రథమ పంక్తి




ప్రస్తుత కాలంలో పరిశుద్ధంగా జీవించడం సాధ్యమా, అని అనేకమంది చోద్యంగా అడుగుతుంటారు. పరిశుద్ధత దుర్లభమైన విషయమని సాతాను నేటి తరం వారిలో, మరి ముఖ్యంగా యవ్వనస్థుల మనసుల్లో నాటుతూ ఉన్నాడు. మన దేవుడైతే పరిశుద్ధుడు. పరిశుద్ధులుగా ఉండటానికే ఆయన మనల్ని పిలుస్తున్నారు. దేవునికున్న ఒక విలక్షణమైన అత్యద్భుతమైన లక్షణం ఈ పరిశుద్ధత. అందును బట్టే మనం ఆయన్ని ఆరాధిస్తున్నాం. అపోస్తలుడైన పేతురు – "నేను పరిశుద్ధుడను గనక మీరునూ పరిశుద్ధులై ఉండుడి" అనే దేవుని ఆజ్ఞను మనకు జ్ఞాపకం చేస్తారు (1 పేతురు 1:16). అలాగే లేఖనాలు దేవుడు మనల్ని అపరిశుద్ధమై ఉండటానికి కాక పరిశుద్ధులై ఉండటానికే పిలిచారు అని కూడా తెలియజేస్తున్నాయి (1థెస్స 4:7) పరిశుద్ధతకైనా ఈ పిలుపు సార్వత్రికమైనది, అది పరిశుద్ధతకైన ఆహ్వానం కాదు, అది పరిశుద్ధతకైన ఆజ్ఞ. పరిశుద్ధతకై ఆజ్ఞాపించిన దేవుడు, ఆ పరిశుద్ధతకైన కృపనూ అనుగ్రహిస్తారు. ఎందుకంటే, పవిత్రపరచాలన్నదే ఆయన చిత్తం. కాబట్టి మన శరీరాత్మలను ఆయనకు అప్పగించుకోవాలి (రోమా 6:19).

నిజ పరిశుద్ధత బయటకు కనపడే వాటికే పరిమితమవ్వకూడదు. అది మన ఆలోచనలకు, మన మాటలకు, మన క్రియలకూ విస్తరించి ప్రతిబింబించాలి. పరిశుద్ధంగా జీవించడంలో రోజువారీ పోరాటాలు ఎదురవుతూ ఉంటాయి. అయితే పరిశుద్ధాత్మ దేవుడు వాటిని అధిగమించడానికి, దేవుని ముందు మనం నిందారహితంగా నిలబడడానికి విశ్వాస్యతతో సహాయం చేస్తారు ( కొలస్సీ 1:22).

తలంపులు : మన శరీరంలో కంటే, మనస్సులోనే- అపరిశుద్ధ ఆలోచనలు, గర్వం, అసూయ, కీడు చేయాలనే తలంపులు వంటి- అనేక పోరాటాలు ఉత్పన్నమవుతాయి. ఈ పోరాటాల్ని అధిగమించడానికి దేవుని వాక్యాన్ని కంఠస్థం చేస్తూ, మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలి (కీర్తన 119:15) మరియు మన కళ్ళకు, చెవులకు కావలి కాచుకుంటూ ఉండటం కూడా ఎంతో ముఖ్యం. ఏవిధంగానైతే ఒక సాలె పట్టునుండి సాలె పురుగును తీసివేయటం ద్వారా ఆ సమస్య యొక్క మూలాన్ని తీసివేస్తామో, అలాగే దేవుని సహాయంతో పాపం యొక్క వేరుని గుర్తించి, తీసివేయాలి (2 కొరింథీ 10:5) . మరియు క్రీస్తు యేసు కలిగిన ఆ మనస్సును మనం అనుదినం సరికొత్తగా కలిగి, దాన్ని ప్రతిబింబించడాని కై అనుదినం దేవుని వేడుకుందాం (ఫిలిప్పీ 4:8).

మాటలు: మన తలంపులు- మాటలు, క్రియల రూపంలో వ్యక్తపరచబడుతూ ఉంటాయి. లేఖనాలు మాటల యొక్క శక్తి, బాధ్యతల గురించి విస్తారంగా తెలియజేశాయి (సామెతలు 12:18, 12:22, 19:9, 16:28, 25: 23;15:1; 26:22- 23; ఎఫెసీ 5:3-4,4:31; రోమా 1:29-30; 2 తిమోతి 3:3-5; మత్తయి 12:36). జీవ మరణాలు నాలుక వశమున ఉన్నవి (సామె 18:31) కాబట్టి, పరిశుద్ధమైన మాటలు కలిగి ఉండటం ఎంతో ముఖ్యం.

క్రియలు: ఇతరుల పట్ల ప్రేమ, గౌరవం, సహకారం,న్యాయంగా ప్రవర్తించే అన్ని విషయాల్లోనూ ఎటువంటి పక్షపాతం లేని పరిశుద్ధతను దేవుడు మన నుండి ఆశిస్తున్నారు. "పరిశుద్ధాలంకారములు ధరించుకొని యెహోవాను ఆరాధించుటకు "మనమందరం పిలవబడ్డాం." (కీర్తన 96:9). పరిశుద్ధులుగా, నిర్దోషులుగా ఉండుటకు మనం పిలవబడ్డాం (ఎఫెసీ 1:4). యజమానునికి అర్హమైన పాత్రగా ఉంటూ, ఆయనచే వినియోగించబడటకు, ఆయన మనల్ని శిక్షిస్తున్నారు మరియు పవిత్రీకరిస్తున్నారు ( హెబ్రీ 12:10; 2 తిమోతి 2:21). అనుదినం మనం ఆయన్ను సేవిస్తూ ఉండగా, ఆయన మహిమార్థం పరిశుద్ధంగా జీవించడానికైన సమర్థతను ఆయనే అనుగ్రహించును గాక!

**మెర్సీ సెల్విన్,** సమాచార విభాగం

మనకు ఈ వాగ్దానములు ఉన్నవి
గనుక దేవుని భయముతో
పరిశుద్ధతను సంపూర్తిచేసికొనుచు,
శరీరమునకును ఆత్మకును కలిగిన
సమస్త కల్మషము నుండి మనలను
పవిత్రులనుగా చేసికొందము.
2 కొరింథీ 7:1

పవిత్రమైన జీవితం తనంతట తానే
ఒక అద్భుతమైన శక్తి, మరియు అది
అనేక లోపాలను భర్తీ చేస్తుంది;
నిజానికి, ఒక మనిషి ఇవ్వగల
ఉత్తమమైన ప్రసంగం అదే.
- చార్లెస్ హెచ్. స్పర్జన్

పవిత్ర జీవితం అంటే సన్యాసి
జీవితం కాదు, దిగులుగా లేదా
ఏకాంత జీవితం కాదు, కానీ దైవిక
సత్యం ద్వారా నియంత్రించబడిన
జీవితం మరియు క్రైస్తవ విధిలో
నమ్మకంగా ఉండటం. మనం
ఇంకా దానిలో ఉన్నప్పుడు లోకానికి
మించి జీవించడం అంటే అది.
- ట్రయాన్ ఎడ్వర్డ్స్

మనలను రక్షించి పరిశుద్ధమైన
పిలుపుతో ఆయన మనలను
పిలిచెను. ఆ క్రీస్తుయేసు,
మరణమును నిరర్థకము
చేసి జీవమును అక్షయతను
సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను.
2 తిమోతికి 1:9

# FRIENDS FOCUS

## Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

## Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS
*A monthly blossom of FMPB*

General Secretary
**Vijay Prasanna Isaac**

Publisher & Editor
**S. John Berlin**

**SUBSCRIPTION**
**Annual - Rs.100**
**Life - Rs.1500**

H.Q: 29, High School Road, Ambattur,
Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

*Layout and Preparation:*
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



ప్రియ ప్రార్థనా భాగస్వాములారా,

నూతన సంవత్సరంలోని రెండవ నెలలోకి అడుగు పెడుతున్న ఈ తరుణంలో, తరచుగా మనం నూతనోత్సాహంతో తీసుకున్న సరికొత్త నిర్ణయాల్ని మన స్థిర, రోజువారీ పరిస్థితులు, అవసరాలు అణచివేస్తూ ఉంటాయి అని మనం జ్ఞాపకం చేసుకోవాలి. మనం వేసుకున్న ప్రణాళికలు, మన ప్రాధాన్యాలను గణించుకుంటూ కూర్చునే సమయం కాదిది. ఇది లోతైన నిబద్ధత, జాగరూకతలతో దేవుని స్వరాన్ని వినవలసిన సమయం. దేవుని బిడ్డలమైన మనకు, నూతన సంవత్సరమంటే కేవలం క్యాలెండర్ పేజీని తిప్పడం కాదు; అది నిరంతరం నిలిచి ఉండే దేవుని పిలుపుకు నూతనీకరించబడిన విధేయతను కనపరచడం. మన క్రైస్తవ పిలుపు, మనం ఏమై ఉన్నామో అన్న విషయాన్ని స్థిరపరుస్తుంది, మన ఉనికిని స్పష్టపరుస్తుంది మరియు ఆయా కాలమాన పరిస్థితులు, తరుణాలలో చరిత్రలో మనం ఎక్కడ నిలబడ్డామన్న విషయాన్నీ తెలియజేస్తుంది. ఇది దైవిక ప్రణాళికయే కానీ, కాకతాళీయంగా జరిగే విషయం కాదు.

మన ఈ భారతదేశంలో, దేవునిచేత పిలవబడటం ఎంతో పవిత్రమైన ఆధిక్యత మరియు భారభరితమైన బాధ్యత కూడా. ఘనమైన సంస్కృతీ సాంప్రదాయాల సంక్లిష్టత, లోతైన చారిత్రక నేపథ్యాలు కలిగిన ఈ ప్రాచీన దేశంలో, దేవుడు మనకు ఇచ్చిన పిలుపు యాదృచ్ఛికమైనది కాదు. అది ఉద్దేశపూర్వకమైనది మరియు బుద్ధిపూర్వకమైనది. దీని గూర్చి యేసు పలికిన– "మీరు నన్ను ఏర్పరచుకొనలేదు; మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహించునట్లు మీరు వెళ్లి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని" (యోహాను 15:16) ఎంతో స్పష్టంగా ప్రతిధ్వనిస్తూ ఉంటాయి. గత దశాబ్దాలుగా, దేవుడు అతి సామాన్య భారతీయ స్త్రీ– పురుషులను, అసాధారణ విశ్వాసంతో జీవించడానికీ మరియు సంఘాలకూ మరియు వాటి మిషను పరిచర్యలకూ వారసత్వ రూపకంగా నిలబడాలనే ఆజ్ఞనిచ్చారు.

క్రైస్తవ పిలుపు, క్రీస్తుకు సంబంధించినది. అది ఆయన శరీరమనే సంఘంతో సంబంధించిన బంధంతో ప్రారంభమవుతుంది. కుల మత వారసత్వాలతో వేళ్లూనుకున్న ఈ సమాజంలో, సువార్త మనకొక సరిక్రొత్త సమూల గుర్తింపును ఇస్తుంది. అది సామాజిక, స్థితిగతులకు సంబంధించింది కాదు, అది కృప వలన అనుగ్రహించబడేది. సువార్త– భారతీయతను, దాని సాంస్కృతిక నేపథ్యాన్నీ గౌరవిస్తూ, భారతీయుల జీవితాలను సమూలంగా మార్చి వేస్తూ, భారతదేశ నేలలో వేళ్ళూనుకున్నదన్న సత్యానికి, ప్రాచీన క్రైస్తవ సమాజం సాక్ష్యమిస్తూ ఉంది.

భారతదేశంలో క్రైస్తవ పిలుపు, తరచుగా సార్వజనీక ప్రాముఖ్య అంశంగా కాక విశ్వాస ఆధారిత ఉనికిగా వ్యక్తపరచబడుతూ ఉంటుంది. సువార్త– ఉపాధ్యాయులు, రైతులు, నర్సులు, సువార్తికులు, కళాకారులు మరియు వృత్తివిద్యా నిపుణుల రూపంలో సువార్త ప్రకటించబడడానికి ముందే, అది వారి జీవత గమనంలో వ్యక్తపరచబడుతూ ఉంటుంది. విధవరాళ్లకు, అణగారిన స్త్రీలకు, దీన బాలికలకు విద్య, వృత్తి, త్యాగభరిత సేవ, ప్రేమ, సలహాలను అందిస్తూ దేవుని పిలుపుకు ప్రతిస్పందించిన పండిత రమాబాయి, ప్రవచనాత్మక సాక్షానికి మాదిరిగా నిలస్తుంది. వీరి జీవితం, క్రైస్తవ పిలుపు, సామాజిక వ్యవస్థాకృత విధానాలలో చొరవ చూపే ధైర్యం, దయ ప్రేమలు చూపే మానవ హృదయం కూడా ఉండాలని మనకు గుర్తుచేస్తుంది.

ఈ నిశ్శబ్ద స్థిర సాక్ష్యజీవితాలే, నేటికీ భారతదేశంలో ఉన్న గ్రామాలు పట్టణాలు మరియు వ్యవస్థలలో క్రైస్తవ మిషను యొక్క రూపాంతరీకరణను సాక్షీభూతంగా కొనసాగిస్తున్నాయి.

లేఖనాలు, క్రైస్తవ పిలుపుకు తగిన మాదిరిగా బర్నబాను మన ముందుకు తీసుకువస్తాయి. అ. కా. 4: 36- 37 వచనాల ద్వారా మన ముందుకు వచ్చే బర్నబా, తన భూమిని అమ్మి, ఆ వెలను తీసుకువచ్చి అపోస్తులుల పాదాల వద్ద పెడుతూ తన ఉదార, అణకువ గల హృదయం గురించి మనకు ఎంతో బోధిస్తాడు. భారతీయ నేపథ్యంలో, భూమి వంశపారంపర్యతకు, ఎనలేని భద్రతకూ నిదర్శనంగా నిలుస్తుంది. బర్నబా యొక్క క్రియ, మనలో ఒక ప్రశ్నను రేకెత్తిస్తుంది: వ్యక్తిగత లేక స్వలాభం కంటే దేవుని మిషనుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నావా?

సౌలు భయపడుతూ, తృణీకరించబడుతూ ఉన్న సమయంలో బర్నబా అతని పక్కన నిలబడి అతనిని అపోస్తులులకు పరిచయం చేశాడు (అ.కా. 9:26-27). క్రైస్తవ పిలుపు అంటే, అపార్థానికి గురైన వారి పక్కన నిలబడటం మరియు మరి ముఖ్యంగా క్రొత్తగా పిలవబడిన మొదటితరం విశ్వాసులు పక్కన నిలబడటం మరియు అణగారిన వెనుకబడిన వర్గాల వారి పక్కన నిలబడటం కూడా. అటు తర్వాత, బర్నబా అంతియొకయకు పంపబడ్డాడు. అతడు అక్కడికి అజమాయిషీ చేయటానికో లేక నియంత్రించడానికో కాదు, విశ్వాసులను ప్రోత్సహించడానికి పంపబడ్డాడు (అ.కా. 11:22-24). అతని పరిచర్యయైన ప్రోత్సహించే పరిచర్య కూడా ఎంతో లోతైన పరిచర్య అని మనకు తెలియజేస్తుంది. భారతీయ సంఘాలు ఎంతో ఒత్తిడి, అస్థిరత, శ్రమల వలన అలసటకు లోనవుతున్న ఈ తరుణంలో, ఒకరినొకరం బలపరచుకుని, విశ్వాసంలో ఆదరించి ప్రోత్సహించుకోవలసిన అవసరత మునుపటికంటే నేడు ఎంతో ఉంది.

బర్నబా తన పరిచర్యను తర్వాతి వచ్చే తరంపై మదుపు చేశాడన్నది ఎంతో ప్రాముఖ్యమైన విషయం. అతను పౌల ను వెతుకుతూ వెళ్లి అతని పరిచర్యలో భాగస్వామి అయ్యాడు (అ.కా. 11:25-26) మరియు చుట్టూ ఉన్న వాళ్ళందరూ మార్కు ను నిరాకరించగా అతను మార్కును ఆదరించి స్థిరపరిచాడు (అ.కా. 15:36-39) బర్నబా జీవితం, క్రైస్తవ పిలుపు అంటే తమ తమ స్థానాలను భద్రపరచుకోవటమో లేక ఆయా పరిస్థితులకు తలవంచటమో కాదు, దేవుని ఉద్దేశం ప్రకారమైన పనులకు ఇతరులను విడుదల చేయడమని కూడా మనకు బోధిస్తుంది.

భారతదేశ క్రైస్తవ చరిత్ర అంతటిలో క్రైస్తవుని పిలుపు, దయ జాలితో చేసే సేవ మరియు పరిచర్యలు అవిభాజ్యమైనవని తెలియజేస్తూ ఉంటుంది. దేవుని పిలుపుకు స్పందిస్తూ విశ్వాసులు- పాఠశాలు, ఆస్పత్రులు అనాధ శరణాలయాలు, చిల్డ్రన్ హోమ్‌లు, సహాయక కేంద్రాలను నిర్మిస్తూ నిరాశ్రయ, నిర్బలులకు క్రీస్తు ప్రేమను దృశ్యాత్మకంగా చూపించారు. భారతదేశంలో క్రీస్తును అనుసరించటమంటే- అపార్థాలకు, వెలివేతకు లేక హింసకు గురవ్వటమే. అయితే, శ్రమలెన్నడూ క్రీస్తు పిలుపును ఆపలేకపోయాయి. భారతదేశ సంఘ గాథలో సిలువ విశ్వాస జీవిత ముగింపు కాదు, అది పునరుత్థాన జీవిత మార్గమని ఎలుగెత్తి చాటుతుంది. లేఖనాలు- "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించినయెడల అతడు సిగ్గుపడవద్దు..." (1 పేతురు 4:16) అని మనకు బోధిస్తున్నాయి. విశ్వాసంతో నిలబడి ఉండటమే సంఘం యొక్క అత్యంత శక్తివంతమైన సాక్ష్యం.

ఈ వాక్య వెలుగులో గాస్పల్ రథం పరిచర్య నూతనీకరించబడిన సరికొత్త కార్యక్రమానికి మించిన ఉజ్జీవం కలిగినదై ఉండాలి. అది చర్చిలలో మిషను హృదయ స్పందనను పున ప్రేరేపించేదిగా ఉండాలి. ఏవిధంగానైతే ఫిలిప్పు ఒక మాములు రోడ్డు మార్గన ఐతియోపియుడ్ని కలిశాడో, పౌలు సంతవీధులలో మరి యు జన సామర్థ్యం గల ప్రదేశాల్లో క్రీస్తును ప్రకటించాడో అదేవిధంగా సువార్త మన చర్చి గోడలను దాటి, అనుదినం ప్రజలు సంచరించే వృత్తి, ప్రయాణ మరియు ఇతర ప్రదేశాలకు విస్తరించాలి. ఇదే స్ఫూర్తితో నవనీధర్ అన్నన్ గారు మరియు వారి బృందం ప్రార్థనాపూర్వకంగా, సంఘాలలో ఆత్మల పట్ల భారాన్ని మేల్కొల్పాలనే దర్శనంతో మరియు మిషను గురించిన స్పష్టతను సంఘాలకు ఇస్తూ దేవుని బిడ్డలను మిషను వైపుకు నడిపించాలనే ఉద్దేశంతో చెన్నై మరియు తిరునల్వేలీలలో రెండు మిషను వివరణాత్మక కార్యక్రమాలను ప్రారంభించారు. సభ్య

సమాజంలోని అనేకమందికి సువార్త చేరని ఆ పరిస్థితుల్లో మరియు చర్చి ప్రాంగణాల్లోకి ప్రవేశించేందుకు జనులు జంకుతున్న ఆ నేపథ్యంలో సువార్త రథం పరిచర్య సాంస్కృతికంగా, సామాజిక సత్సంబంధితంగా సాక్ష్యంగా నిలుస్తూ తమ సంగీత-గాన, లేఖన-సహిత, ప్రేమ దయ నిశ్చయతలతో క్రీస్తును ప్రకటించింది. నేడు దేవుని బిడ్డలైన మనం సైతం, ఈ ప్రోత్సాహక విలువలను నిరంతర ఎడతెగని ప్రార్థనలు, లోతైన ప్రభావాలను నిరంతరం నిలిచి ఉండే ఫలాలకై దేవుని ప్రార్థిస్తూ ఇటువంటి జీవితాలను కలిగి ఉండాలని మిమ్మల్ని కోరుతున్నాం.

మన పరిచర్యలో మనం ముందుకు కొనసాగుతూ ఉండగా, క్రైస్తవులమైన మనం, ముందున్న రోజుల్లో నిర్వహించబోతున్న అనేక కార్యక్రమాలకై కూడా ప్రార్థించ వలసిందిగా పిలవబడుతూ ఉన్నాం. రానున్న రోజుల్లో నిర్మించబోతున్న మేనేజ్మెంట్ కమిటీ, కార్యనిర్వాహక కమిటీ, మరియు జాతీయ ప్రణాళికి సదస్సు-2026 కొరకు మీ ప్రార్థనలను అభ్యర్థిస్తున్నాం. ఇవన్నీ కేవలం పరిపాలనా సంబంధిత కూడికలు మాత్రమే కాదు, అవి నాయకత్వం వైపుకు, సేవా నిర్వహణ వైపుకు దేవుని మిషను పట్ల, నూతనీకరించబడిన విధేయత వైపుకు దేవుడ్ని తన దృష్టిని నిలిపి ఉంచమని కోరుకునే పరిశుద్ధ ప్రదేశాలు.

అలాగే, ఈ మధ్యనే సంతోషానందాలతో రజతోత్సవ వేడుక జరుపుకున్న ఉత్కళ ప్రాంతం పట్ల తన సడలని విశ్వసనీయతను చూపిన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. సహనం, త్యాగం, ప్రార్థన, విశ్వాసాలతో నాటిన విత్తనాలు, నేడు ఫలాలను అందిస్తున్నాయి. ఈ మైలురాయి వద్ద నేడు నిలబడి, దేవుడు గతంలో చేసిన కార్యాలు బట్టి ఆయనకు కృతజ్ఞతాస్తులు చెల్లిస్తూ, ఆయన ప్రారంభించిన ఘనమైన కార్యాన్ని మరింత లోతుగా, సూరంతలుగా ఫలభరితం చేయగలరనే ఆశా నిరీక్షణలతో ముందుకు కొనసాగుతున్నాం.

అదే స్ఫూర్తి, నిరీక్షణలతో ప్రార్థన చేస్తూ, భారాన్ని ఆయనపై వేస్తూ భవిష్యత్తు మిషనుకై మిషను కన్సల్టేషన్ నిర్వహించబోతున్నాం. ఈ మిషను కన్సల్టేషన్, పరిశుద్ధాత్మ దేవుని నడిపింపు ద్వారా, లేఖన ఆధారితంగా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా, సార్వత్రిక సాక్షీభూత మార్గాలలో నడిపించుటకై ప్రార్థించగలరు.

అలాగే, విస్తృత క్రైస్తవ సమాజం మా కొరకు మనఃపూర్వకంగా ప్రార్థించాలనీ, ఇంత దూరం తన మహిమార్థం నడిపించిన దేవుడు, ఈ దేశాన్ని సైతం మనకు అప్పగించి, ఆశీర్వదించాలనీ ప్రార్థించగలరు.

ఇక చివరిగా మన ప్రార్థనా భాగస్వాములందరూ సంక్లిష్టమైన పరిస్థితుల నేపథ్యాల మధ్య, ఎంతో విశ్వాసంతో పరిచర్య చేస్తున్న మన మిషనరీలను మీ మీ ప్రార్థనల్లో జ్ఞాపకం చేసుకోగలరు. అనేకమందైతే శ్రమలు, అపోహలు, అపార్థాలు, వ్యతిరేకతల నడుమ సిలువ భారాన్ని మోస్తూ మౌనంగా విధేయతతో పరిచర్య చేస్తున్నారు. వారికి వారి కుటుంబాలకు దైవిక కాపుదల లభించుటకు మరియు హింసాత్మక పరిస్థితుల్లో దేవుడు వారికి భద్రత అనుగ్రహించుటకు, అసత్య నేరాలు, రోడ్డు ప్రమాదాలు మరియు ఇతర హానికర పరిస్థితులూ వారి దరిచేరకుండుటకు కూడా ప్రార్థించగలరు. అలాగే వారి భౌతిక-మానసిక - ఆత్మీయ - ఆరోగ్య - శక్తిసామర్థ్యాలు మరియు ఆత్మీయ దిగజారుడుతనాల నుండి కూడా కాపుదల కోసం దేవుని ప్రార్థించగలరు. మరియు వారు ఉన్న అనారోగ్య పరిస్థితి, అనుదిన రోజువారి కార్యక్రమాల్లో కావలసిన శక్తి సామర్థ్యాలు మరియు ఉచ్ఛరింపశక్యం కాని శాంతి సమాధానం, ధైర్యాలను దేవుడు వారికి అనుగ్రహించుటకూ ప్రార్థించగలరు. తన సేవకులకు సాక్షంలో అవసరమైన ధైర్యాన్ని కష్టాలు ఎదుర్కొనే స్థితిస్థాపకతనుతమ జీవితాలలో దేవుడు మహిమపరచబడే వరకు అవసరమైన ఓర్పు సహనాలను దేవుడే వారికి అనుగ్రహించును గాక!

మనమందరం ఎడతెగని ప్రార్థనలతో, వెనుదీయని ఓలిమితో ఇంకా ప్రతిధ్వనిస్తున్న దేవుని పిలుపుకు ధైర్యంగా విధేయత చూపుతూ మన ముందున్న ఆత్మలనే గొప్ప పంటకై దేవుని ప్రార్థిద్దాం.

ప్రభువు పరిచర్యలో మీ



**రెవ విజయ్ ప్రసన్న ఐజక్**
ప్రధాన కార్యదర్శి

# పరిశుద్ధతకై పిలుపు



## మన దేవుని పరిశుద్ధత

పాపం, మొదటి మానవుడ్ని పరిశుద్ధ దేవుని నుండి వేరు చేసింది. అయినప్పటికీ మనం ఆరాధించే దేవుడు నిరంతరం పరిశుద్ధుడై ఉన్నాడు. "యెహోవా వంటి పరిశుద్ధ దేవుడు ఒకడునులేడు" (1 సమూ 2:2) అనియూ మరియు "యెహోవా, వేల్పులలో నీవంటివాడెవడు పరిశుద్ధతనుబట్టి నీవు మహానీయుడవు" (నిర్గమ 15:11) అనీ లేఖనాలు ప్రకటిస్తున్నాయి.

యెషయా కు కలిగిన దర్శనంలో, "సైన్యములకు అధిపతియగు యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" అని సెరూపులు నిరంతరం గాన ప్రతిగానాలు చేస్తున్నారని కూడా మనకు తెలుపబడింది.

ఆదికాండం 17:11 లో అబ్రహాము 99 ఏండ్ల వయస్సు గల వాడై ఉన్నప్పుడు, దేవుడు అతడిని, "నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై ఉండుము" అనే ఆజ్ఞ ఇచ్చారు. ఆది నుండి తన ప్రజలమైన మనల్ని దేవుడు పరిశుద్ధత కొరకై వేరు చేస్తూ ఉన్నారు. అపోస్తులైన పౌలు– "మనము తన యెదుట పరిశుద్ధులము నిర్దోషులముగా యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను" (ఎఫెసీ 1:4) అని వ్రాస్తున్నాడు. మరియు దేవుడు తానే, "మీరు నాకు పరిశుద్ధులై యుండవలెను. యెహోవా అను నేను పరిశుద్ధుడను. మీరు నావారై యుండునట్లు అన్యజనులలో నుండి మిమ్మును వేరుపరచితిని" ( లేవీ 20:26) అని ప్రకటిస్తున్నారు.

మనం దేవుని వాక్యాన్ని పరిశుద్ధ గ్రంథమని, మనల్ని నడిపించే ఆత్మని పరిశుద్ధాత్మ అనీ అంటాం కదా! అలాగే, దేవుడ్ని నిజంగా సేవించే వ్యక్తుల్ని, "దైవజనులు" (2 రాజులు 4:9) అని అంటూ ఉంటాం కదా ! దేవుని సేవకులుగా మనం పొందగల అత్యుత్తమ సాక్ష్యమిదే.

## 1 మన పవిత్రీకరణ పరిశుద్ధీకరణలకై పిలుపు

**(లేవీ 20:7)**

ధర్మశాస్త్రం ఇవ్వబడడానికి ముందే దేవుని బిడ్డలు పరిశుద్ధ జీవితాన్ని జీవించారు. యోబు అబ్రహాంకు ముందే జీవించాడని అంటారు. దేవుడు తానే యోబు గురించి, "అతడు యథార్థవర్తనుడును, న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు" (యోబు 1:1) అని సాక్ష్యం ఇచ్చారు. 31వ అధ్యాయానికి వచ్చేటప్పటికి, యోబు తాను దేవుని యెదుట నడిచిన నడత గురించి సాక్ష్యాన్నిస్తూ ఉన్నాడు.

అలాగే ,యోబు తర్వాత వచ్చిన యోసేపు కూడా ఆది 39:9 లో, "నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందును" అని అంటాడు. అతను జైలు శిక్ష కంటే పరిశుద్ధతనే మిన్నగా ఎంచాడు.

అప్పటికి ధర్మశాస్త్రం లేకపోయినప్పటికీ – ఈ భక్తులందరూ ఈ పాపలోకంలో దైవ కేంద్రిత పరిశుద్ధ జీవితాలు జీవించారు. వీరి జీవితాలు, దేవుని సహవాసంతో పరిశుద్ధ జీవితాలు సాధ్యపడగలవని మనకు తెలుపుతున్నాయి.

అలాగే తొలి తరం సంఘ విశ్వాసుల్లో ఎక్కువ శాతం మంది లేఖనాలను చదవలేకపోయేవారు. అయినప్పటికీ వారి జీవితాలు విధేయత, ప్రార్థన, దైవభీతిల రూపకంగా ఉండేవి.

## 2 తన వంటి పరిశుద్ధ జీవితం జీవించడానికై పిలుపు

**(1 పేతురు 1:16; లేవీ 20:26)**

పరిశుద్ధతకై, మన ప్రమాణం ఇతర వ్యక్తులు కాదు – యేసుక్రీస్తే మన ప్రమాణం. "క్రీస్తు కూడ మీ కొరకు బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచిపోయెను." (1 పేతురు 2:21).

పరిసయ్యులు తమను తాము ఇతరులతో పోల్చుకుంటూ, తమ నీతిని సమర్థించుకుంటూ ఉండేవారు (లూకా 18:10-12). పౌలైతే దేవుని ఎదుట నిలబడినప్పుడు- "పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది. అట్టి వారిలో నేను ప్రధానుడను." (1 తిమోతి 1:15) అని అంటాడు. యోహాను పత్రికలు వ్రాస్తూ ఉన్నప్పుడు- "మన పాపాలను మనం ఒప్పుకొనిన ఎడల" అని వ్రాస్తూ, దేవుని కృపావసరతా బృందంలో తననూ చేర్చుకుంటాడు. ఎజ్రా, నెహెమ్యా, దానియేలు తమ గ్రంథాల్లోని 9వ అధ్యాయాలలో, తాము పాప వీక్షకులం అన్నట్లు కాక, తామూ ఆ పాపభాగస్వాములం - అంటే దైవ ఆజ్ఞను మీరి న వ్యక్తులతో తమను తామూ ఎంచుకున్నారు.

ఎప్పుడైతే మనం మనల్ని ఇతరులతో పోల్చుకుంటామో అప్పుడు మనం పరిశుద్ధులుగా కనపడతాం. అయితే ఎప్పుడైతే మనల్ని మనం దేవునితో పోల్చుకుంటామో - అప్పుడు మన నిజ స్థితిని కనుగొంటాం మరియు పశ్చాత్తాపంతో పాపక్షమాపణ వైపు పరుగు పెడతాం.

## 3 మనల్ని పరిశుద్ధపరిచే దేవుడు (లేవీ 20:8)

కొత్త నిబంధనా యుగంలో జీవించే మనకు దేవుడు తన పరిశుద్ధాత్మనిచ్చారు - అది ఎంతో గొప్ప ఆధిక్యత. అదే సమయంలో, మనం అంత్యదినాలలో జీవిస్తున్నామన్నది కూడా వాస్తవం. యేసు, "అక్రమము విస్తరించుటచేత అనేకుల ప్రేమ చల్లారును" (మత్తయి 24:12) అనీ అన్నారు. పౌలైతే అంత్య దినములలో అపాయకరమైన కాలములు వచ్చును" అని మనల్ని హెచ్చరించారు.

ఇంత విపరీత పరిస్థితుల్లో కూడా దేవుడు మనల్ని నిస్సహాయుల ుగా వదిలివేయలేదు. పరిశుద్ధాత్మ దేవుని శక్తి ద్వారా ఆయన మనల్ని పవిత్రీకరిస్తూ ఉన్నారు. "అయితే ఆయన, అనగా సత్యస్వరూపియైన ఆత్మ వచ్చినప్పుడు మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును" (యోహాను 16:13). యేసు సైతం- "సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము" (యోహాను 17:17) అని మన కొరకు ప్రార్థించారు.

మనం, ఆయన కట్టడల్ని అంటిపెట్టుకుని, వాటిని అనుసరించాలని ఆజ్ఞాపించబడ్డాం (లేవీ 20:8). మరియు "యెహోవా ఉపదేశములు నిర్దోషమైనవి, అవి కన్నులకు వెలుగిచ్చును" (కీర్తనలు 19:8) అని కూడా మనకు చెప్పబడింది. దైవ వాక్యానికి విధేయత చూపడం ద్వారానే పరిశుద్ధ జీవితం జీవించడం సాధ్యపడుతుంది.

## 4 పరిశుద్ధాలంకారములతో జీవించుటకై పిలుపు (కీర్తనలు 96:9)

మనం స్నానం చేసి, మనల్ని మనం శుభ్రపరచుకున్న తర్వాత తల దువ్వుకుని శుభ్రమైన దుస్తులో కట్టుకుని సిద్ధపడతాం. పురుషులు చక్కగా సిద్ధపడతారు. స్త్రీలైతే పొందికగా సిద్ధపడతారు. ఎప్పుడైతే మనం ధరించిన వస్త్రాలు తగినవిగా ఉంటాయో అప్పుడు మనం, అందరికీ కనబడడానికి యోగ్యుల మనుకుంటూ ఉంటాం కదా!

అలాగే మనం- ప్రేమ, అణకువ, యథార్థత, దయ-జాలి , సత్యాలనే పరిశుద్ధాలంకారాలను ధరించుకోవాలి. దీని గురించి యెషయా మాట్లాడుతూ- "అతని నడుమునకు నీతియు అతని తుంట్లకు సత్యమును నడికట్టుగా ఉండును." (యెషయా 11:5) అని అంటాడు. మరియు ప్రకటన 22:11- "పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే యుండనిమ్ము" అనీ మనకు బోధిస్తుంది.

మనమెందుకు పరిశుద్ధీకరించబడ్డాం?

ఈ పాప లోకంలో, దేవుని చేత వినియోగించబడటానికి మనం పరిశుద్ధీకరించబడ్డాం. ఆయన ఉద్దేశాలు నెరవేర్చే పాత్రలుగా మనం ఉండాలని - అలాగే, ఆయనకు తగిన విధంగా పరి శుద్ధంగా జీవించాలనీ ఆయన కోరుకుంటున్నాడు.

తరచుగా వినియోగించబడే పాత్ర, తరచుగా తప్పక శుభ్రం చేయబడాలి. ఎన్నడూ వినియోగించబడిన పాత్ర ముట్టుకోబడనిదై , ప్రదర్శనకై అద్దాలలో ఉంచబడుతుంది. దేవుని పిల్లలుగా మనం, ఆయన సేవలో అనుదినమూ వినియోగించబడాలి. అందుకై, అనుదిన పరిశుద్ధీకరణ చాలా ముఖ్యం.

ఎవరైతే నిజంగా దేవుడ్నీ, దేవుని పరిచర్యనూ కోరుకుంటారో, వారు గుడారం నుండి బయటకు వచ్చి పాళెం బయట ఉన్న ప్రత్యక్ష గుడారం వద్ద ఆయన్ను కలుసుకోవాలి (నిర్గమ 33:7). మనం ప్రతి దినం సరికొత్తగా మనల్ని మనం దేవుని పరిశుద్ధతకై అప్పగించుకుందాం, తద్వారా పరిశుద్ధాత్మ మన ద్వారా ఆయన మహిమార్థ కార్యాలు జరిగించునట్లు పరిశుద్ధంగా జీవిద్దాం.

**- రెవ ఎస్ దేవదాస్**

విశ్రాంత మిషనరీ- ఎఫ్ఎంపిబి

# దేవుని సన్నిధిలో జీవించడం ఎలా



దేవుని సన్నిధిలో సంతోషించటమే నా జీవిత ముఖ్య లక్ష్యం. ఈ పాఠాన్ని ఆయనే నాకు నేర్పించారు. ఏవిధమైన సేవ చేయడం కన్నా, ఆయన సన్నిధిలో నేర్చుకుంటూ, ప్రతీ దినం నా అంతరంగ పురుషుడ్ని బలపరచుకోవటమే నాకెంతో ముఖ్యమైన అంశం. సువార్తను పంచుకోవడం కంటే, విశ్వాసులను బలపరచడం కంటే, బాధపడుతున్న వారిని ఆదరించడం కంటే, ఈ పాపలోకంలో పరిశుద్ధంగా జీవించడం కంటే, ముందుగా నేను తప్పక దేవుని సన్నిధిలో నిరంతరం జీవించాలి.

అనేక సంవత్సరాలు పాటు నేను పెందకడనే లేచి ప్రార్థించాను. అయినప్పటికీ దేవుని సన్నిధిలో ధ్యానించేటప్పుడు వచ్చే శక్తిని తక్కువగా అంచనా వేశాను. ఎప్పుడైతే, దైవ వాక్యాన్ని ధ్యానించేందుకు దేవుడు నన్ను ప్రేరేపించి నడిపించారో, అప్పుడు ఆయన సన్నిధిని అనుభవించడం నాకు తేలికైంది, అప్పుడు నా హృదయం ఆయన ముందు ప్రజ్వలించింది. దాపరికం లేని ఆ పరిస్థితుల్లో నేను ఆయనకు మరింత చేరువై, ఆయన సన్నిధిని మరింత లోతుగా అనుభవించి, సంతోషించాను.

ప్రతీ ఉదయం, నేను కొత్త నిబంధనని- చదువుతూ, ధ్యానిస్తూ ఉండేవాడిని, అది నేను ఇతరులకు బోధించడానికి కాదు, నా ఆత్మకు అవసరమైన ప్రతీ విధమైన పోషణను అందించడానికే చేసేవాణ్ణి. అలా ధ్యానించేటప్పుడు నాలో- ఒప్పుకోలు, స్తుతి ఆరాధన, ప్రార్థనలు సహజంగా పెల్లుబికేవి. అయినప్పటికీ నా దృష్టినంతా ఆత్మీయ పోషణపైనే నిమగ్నం చేసేవాణ్ణి.

ఇదంతా చేయడానికి ముందు, ప్రార్థనలో దేవుని సన్నిధిని అనుభవించడానికి నేను ఎంతో ఇబ్బంది పడేవాడిని, ఆయనపై మనస్సు లగ్నం చేయడానికి కష్టపడేవాడిని. ఇప్పుడైతే, లేఖనాలను చదవడం, వాటిపై ధ్యానం చేయటం ప్రారంభించగానే ఆయన సన్నిధి నాకు దగ్గరగా ఉన్నట్లు తెలుసుకోగలుగుతున్నాను. నా మనస్సులోకి ఆయన తీసుకు వచ్చిన ప్రతీ మాట గురించీ, ఆయనతో సంభాషించగలుగుతున్నాను.

దేవుడు నివసించే అత్యంత సంతోషకర స్థలాన్నితెరచే బంగారు తాళం, దైవ వాక్య ధ్యానం. ఇటువంటి మహత్తైన, రూపాంతరీకరణానుభవంలోకి దేవుడు నిన్ను, నన్ను ఆహ్వానిస్తున్నారు.

– **జార్జ్ ముల్లర్** (1992 ఆరై కూవల్ లో ప్రచురించబడిన మాతృకను ఇప్పుడు పునర్ముద్రిస్తున్నాం)


**MISSIONARY INTERVIEW**

*For those who have obeyed God's call...*
*For those burdened to win souls...*
*For those willing to serve across cultures...*

**A rare opportunity to fulfill the Great Commission of Jesus Christ**

**ELIGIBILITY: Minimum qualification:** 12th standard or above
**Age limit:** Unmarried: 18-30 years / Married: Up to 35 years

**VENUE: FRIENDS MISSIONARY PRAYER BAND,** HQ: 29, High School Road, Ambattur, Chennai - 600 053 **DATE:** Saturday, February 21, 2026 **TIME:** 8:00 AM

**CONTACT:** 044-26570404 | 044-26574343 | 8073130527



## ప్రార్థించగలరు

## బోర్డు పరీక్షల కొరకు సిద్ధపడుతున్న విద్యార్థుల కొరకు

**2025-26 విద్యా సంవత్సరానికి గాను 10, 12 వ తరగతుల పరీక్షలకు సిద్ధపడుతున్న మన మిషనరీ పిల్లలని దయతో మీ ప్రార్థనలో జ్ఞాపకం చేసుకోగలరు.**

అలాగే మన ఎఫ్ఎంపిబి సభ్యుల మన మిషనరీ హోంలలో ఉంటూ పబ్లిక్ ప్రశ్నలకు హాజరవుతున్న చిన్నారులను కూడా మీ అనుదిన ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోగలరు.

### మన పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న మన మిషనరీల చిన్నారులు (2025- 2026)

| సంఖ్య | విద్యార్థి పేరు | | తల్లి/ తండ్రి పేరు |
|---|---|---|---|
| 1. | బెన్సీ బి నిరాల | - | రెవ బెన్వర్ ఎం |
| 2. | ఇవాంజిలిన్ జియోని | - | రెవ ఆల్ బిన్ టి |
| 3. | రైమన్ అభిషేక్ బుయిన్యా | - | రెవ లల్టీన్ బుయిన్యా |
| 4. | శైలేంద్ర సింగ్ | - | రెవ సమరేంద్ర సింగ్ |
| 5. | అలీనా ఫ్లోరా | - | శ్రీ బిదూష్ కుమార్ నాయక్ |
| 6. | గ్లాడ్సన్ ఎన్ పాల్ | - | శ్రీ నాగ రాజన్ ఎం |
| 7. | అర్జున్ ఆగస్టీన్ | - | శ్రీ ఇమ్మానుయేల్ మర్ము |
| 8. | క్లిఫ్ఫోర్డ్ యెజెకియా రాజ్ | - | శ్రీ గోవింద రాజన్ |
| 9. | లిజా జానిస్ | - | రెవ.ఆర్ రామస్వామి. వి |
| 10. | జఫ్రీన్ రాజిష్ | - | శ్రీ ఎబి జ్ఞాన సెలిన్ ఎస్ |
| 11. | ప్రియాంశు | - | రెవ బొర్సాత్ బాబు భాయ్ భిమన్ భాయ్ |
| 12. | షర్మోన్ కుమార్ | - | రెవ సర్కార్ రమేష్ బాయ్ జొహురాంబ్ |
| 13. | వివేక్ పీటర్సన్ నాయక్ ఎం | - | రెవ. మంర్యూ నాయక్ జి |
| 14. | బ్లెస్సి జెస్లీన్ | - | శ్రీ బర్నబాస్.ఏ |
| 15. | జెర్మియా వెస్లీ | - | రెవ. గాడ్విన్ కురుబాగరన్ |
| 16. | ఏంజెల్ బోర్డార్ | - | శ్రీ బోర్డార్ అమృత్ భాయ్ బచ్చు భాయ్ |
| 17. | రాగ్లాండ్ గోల్డెన్ | - | శ్రీ మైయిల్ సామి.టి |
| 18. | షర్లీన్ జోసబెల్ .జె | - | శ్రీ జెబ కుమార్ .పి |
| 19. | ఎస్తేర్ ప్రిస్కిల్ల | - | శ్రీ ముత్తు కుమార్ .ఎం |

| | | | |
|---|---|---|---|
| 20. | సెరుబా మెల్బిన్ రాజ్ ఎస్ | - | శ్రీ.సెల్వ రాజ్.ఏ |
| 21. | శామ్యూల్ గ్రేట్ .కె | - | రెవ. దౌజపావో గ్రేట్ |
| 22. | షారోన్ గ్లోరియా హన్స్ | - | రేవ సునీల్ కుమార్ |
| 23. | జాయ్సి కత్రియా నాయక్.కె | - | శ్రీ. శంభూనాథ్ నాయక్ |
| 24. | బెట్టీన వి.జె | - | రెవ. విజయకుమార్ .ఆర్ |
| 25. | తిమోతి లామ్తియాన్ లాల్ | - | రెవ. గిన్ స్వామ్ |
| 26. | గ్లాడిస్ కారా | - | రెవ.సునీల్ దాత కారా |

## మన పాఠశాలలో 12వ తరగతి చదువుతున్న మన సిబ్బంది పిల్లలు ( 2025 2026)

| సంఖ్య. | విద్యార్థి పేరు | | తల్లి/ తండ్రి పేరు |
|---|---|---|---|
| 1. | అపూర్వ | - | రెవ జుబరాజ్ బర్ధన్ |
| 2. | శుభ్ర జ్యోతి ఖరాడో | - | శ్రీ. ఖరాడో బిశ్వో రంజన్ |
| 3. | జేన్ అఖిల | - | రెవ. జాన్సన్ శంకర్.ఐ |
| 4. | అనుగ్రహ పాల్ | - | రెవ. సౌ బియిన్య |
| 5. | కరుణ సూజన్ అబ్రహం | - | రెవ. అబ్రహం థామస్ |
| 6. | ఆరాధన | - | శ్రీ ప్రభాకరన్.ఎన్ |
| 7. | ఇమ్మానుయేల్ జెబ సామ్ | - | శ్రీ బాలమురుగన్.ఎన్ |
| 8. | జే షారోన్ ఏంజలిన్ | - | రెవ. జాన్ శామ్యూల్ .ఏ |
| 9. | శామ్ పాల్ ప్యాట్రిక్స్ | - | రెవ. ఇస్సాక్ ధనా సింగ్ ఆర్ |
| 10. | సుదీప్ జాయ్ బీరో | - | రెవ. సంజయ్ కుమార్ బీరో |
| 11. | షిల్టన్ సింగ్ పాల్ | - | రెవ దయాసింగ్ .ఏ. వై |
| 12. | అనూఖా నర్జరీ | - | శ్రీ ఆరోన్ సింగ్ నర్జరీ |
| 13. | ఎమిలిన్ జెస్సి | - | శ్రీ. ఫేలిక్స్ కమలియోల్ ఎడ్వర్డ్ .ఎస్. ఎస్ |
| 14. | డెరిక్ కెఫలేస్ ఆర్ | - | రెవ. రామసామి.వి |
| 15. | షెల్లిన్ రేష్మ | - | శ్రీ ఎబి జ్ఞాన సెలిన్ |
| 16. | షారోన్ బర్జో | - | శ్రీ. పౌలస్ బర్జో |
| 17. | అర్పణ మిరాక్లీన్ హారిస్ | - | శ్రీ. జాన్ పాల్ హారిస్.జె |
| 18. | అంకిత్ పన్నా | - | శ్రీ జహర్ సాయి పన్నా |
| 19. | జాబేజ్ షైన్ | - | రెవ. రమేష్ వేల్రాజ్. ఏ |
| 20. | స్టీనిష్ గ్రాహం బెల్ | - | రెవ. స్టీఫెన్ .ఆర్ |
| 21. | పి హనసీ జెహోషెబా | - | రెవ.పీటర్ ప్రభాహరన్ |
| 22. | జిజెన్ బాల్గ్. జి. జాషువా | - | శ్రీ విక్టర్ జయశీలన్.పి |
| 23. | ఎడిలీన్ బ్లెస్సి .జె | - | శ్రీ జాన్ దినేష్ జి ఎం |
| 24. | జేసన్ పాల్ | - | శ్రీ కొంకా గిరిబాబు |
| 25. | జాయ్సి సోఫియా | - | శ్రీ మీనుగ ఆదెప్ప ఏ మాథ్యూ |



# క్యాన్సర్

## అవగాహన, నివారణ, నిరీక్షణ

క్యాన్సర్, అనేక వ్యాధుల సమూహం. అసాధారణ రీతిలో మరియు నియంత్రించలేని స్థాయిలో వ్యాధికారక కణాలు శరీర అవయవాలపై దాడి చేసి, ఆయా వ్యాధులను విస్తిరింపజేయడమే ఈ వ్యాధి లక్షణం. మానవ క్యాన్సర్ లలో 100కు పైగా రకాలు ఉన్నాయి. వీటిలో రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, మల,మూత్రాశయాల క్యాన్సర్ మరియు ప్రొస్టేట్ (పౌరుష గ్రంధి) క్యాన్సర్లు అతి సాధారణం. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సరే మానవ సమాజానికి సవాలు విసురుతున్న అతిపెద్ద వ్యాధి. సుమారుగా 33% మందికి, క్యాన్సర్లు -జీవనశైలి సంబంధిత అంశాలైన పొగాకు నమలడం, మద్యపాన సేవనం, ఊబకాయం, కూరగాయలు-ఫలాలను తక్కువగా తినడం, భౌతిక నిస్తేజం, వ్యాయామాలను చేయకపోవడం వల్లనే సంభవిస్తూ, మరణానికి దారి తీస్తున్నాయి. రేడియేషన్, వాతావరణ కాలుష్యం మరియు కొన్ని రకాలైన బ్యాక్టీరియా,వైరస్, పరాన్న జీవులను అంటించుకోవడం వలన కలిగే ఇన్ఫెక్షన్ల వలన 16-18% మందికి క్యాన్సర్లు వస్తున్నాయి మరియు 5-10% మందికి వంశపారంపర్యంగా కూడా ఈ వ్యాధి సోకుతూ ఉంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ వ్యాధుల కారణంగా చనిపోతున్న వారి సంఖ్యలో క్యాన్సర్ కారణంగా మరణిస్తున్న వారి సంఖ్యయే అత్యధికంగా ఉంది. 2020 గణాంకాల ప్రకారం, ఆ ఒక్క సంవత్సరంలోనే క్యాన్సర్ కారణంగా సుమారుగా ఒక కోటి మందికి పైగా చనిపోయారు. అంటే, ప్రతీ ఆరు మరణాలలో ఒక మరణం క్యాన్సర్ కారణంగా సంభవించిందన్నమాట. గ్లోబల్ క్యాన్సర్ అబ్జర్వేటరీ వారి గణాంకాల ప్రకారం, ఒక్క 2020 సంవత్సరంలోనే సుమారుగా 19.3 మిలియన్ల మందికి క్రొత్తగా క్యాన్సర్ సోకింది. క్యాన్సర్ బారిన పడుతున్న దేశాల జాబితాలో అమెరికా,చైనాల తర్వాత భారతదేశం 3వ స్థానంలో ఉంది. గ్లోబోకాన్ వారి నివేదికల ప్రకారం, 2040 నాటికి భారతదేశంలో 2.08 మిలియన్ల మందికి క్యాన్సర్ సోకనుంది. అంటే, ఇది ప్రస్తుత గణాంకాలతో పోలిస్తే 57.5% ఎక్కువన్నమాట.

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4 తారీఖున నిర్వహించడం జరుగుతుంది. తద్వారా క్యాన్సర్ నివారణ, శీఘ్ర గుర్తింపు మరియు ప్రభావపూర్వ చికిత్సలకై అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. 2000 ఫిబ్రవరి 4వ తారీఖున, ప్యారిస్ నందు నిర్వహించబడిన వరల్డ్ క్యాన్సర్ సమ్మిట్ ఎగైనెస్ట్ క్యాన్సర్ న్యూ మిలీనియం ( కొత్త సహస్రాబ్ది ప్రపంచ క్యాన్సర్ వ్యతిరేక పోరాట శిఖరాగ్ర సభ) వారి సూచన మేరకు ఇది నిర్వహించబడుతూ ఉంది. విశ్వవ్యాప్తంగా క్యాన్సర్ కారణంగా సంభవించే మరణాలను తగ్గించడం మరియు క్యాన్సర్ నిరోధక చర్యలు తీసుకునేలా ప్రేరేపించడమే ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ముఖ్య లక్ష్యం. తద్వారా క్యాన్సర్ తో బాధపడుతున్న వారి చికిత్స పట్ల జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఉమ్మడిగా, విశ్వవ్యాప్త వేదిక పైనుండి జాతీయ అంతర్జాతీయ నాయకులు వైద్య సంస్థల దృష్టికి తీసుకువెళ్లి, అందరినీ సంఘటితపరచాలన్నదే ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ ముఖ్య లక్ష్యం. ఇదంతా ఐక్యరాజ్యసమితి నేతృత్వంలో అధికారికంగా నిర్వహించబడుతుంది. ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం, క్యాన్సర్ కు సంబంధించిన తప్పుడు సమాచారాలను ఖండిస్తూ, దాని నివారణకై తీసుకోవాల్సిన చర్యలను సూచిస్తూ అవగాహన కల్పిస్తూ క్యాన్సర్ చుట్టూ నిండి ఉన్న అపోహలను తీసివేసే

కీలక పాత్ర పోషిస్తోంది.ప్రపంచవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం ఈరోజు క్యాన్సర్ కు సంబంధించిన వందలాది కార్యక్రమాలు నిర్వహించబడతాయి, తద్వారా క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు కలిసికట్టుగా ధైర్యాన్ని, సంఘీభావాన్ని అందిస్తాయి. ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం, ప్రతీ మూడు సంవత్సరాలకొక నేపథ్య శీర్షికతో అంటే-నివారణా చర్యల పురికొల్పు,ముద్రిత వనరులతో ప్రచారం మరియు విశ్వాప్తంగా ఇంకా క్యాన్సర్ అవగాహన లేని వారికి అవగాహనను కల్పించే మూడు రకాలైన కార్యక్రమాలు నిర్వహించబడుతూ ఉంటాయి. వుయ్ కెన్, ఐ కెన్ (మనం చేయగలం, నేను చేయగలను); ఐ ఆమ్ అండ్ ఐ విల్ (నేను చేయగలను, నేను తప్పక చేస్తాను ),క్లోజ్ ద కేర్ గ్యాప్ (అశ్రద్ధ ను విడనాడండి) అండ్ నాట్ బియాండ్ అజ్ ( మమ్మల్ని దాటికాదు) అనేవి గత సంవత్సరాల ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ శీర్షికలు. ఇక ప్రస్తుత 2025- 2027 త్రి సంవత్సర శీర్షిక, విల క్షణా ఐక్యత. ప్రతీ ఒక్కక్యాన్సర్ వ్యాధిగ్రస్తుడి జీవిత యాత్రా విల క్షణమైంది, వారి కథ, వారి హృదయాంతరాల్లోని భావోద్వేగాల ను గుర్తిస్తూ, వారి పట్ల శ్రద్ధ జాగ్రత్తలు కలిగి, ఐక్యతతో, వారికి శారీరిక మానసిక బలాన్ని అందించడమే ఈ శీర్షిక యొక్క ముఖ్య ఉద్దేశం.

## ఎఫ్ఎంపిబి కుటుంబం కొరకు ప్రార్థనా పిలుపు

ఈ మహమ్మారి కారణంగా, ఎఫ్ంపిబి కుటుంబంలోని అనేకమంది ప్రియులను మనం ఇప్పటికే కోల్పోయాం, అందునుబట్టి ఎంతో విలపించాం. నేటికీ, మన కుటుంబంలో అనేకమంది ధైర్యం,విశ్వాసాలతో ఈ మహమ్మారి పై తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. భారమైన హృదయాలు, స్థిరమైన నిరీక్షణలతో మన ఎఫ్ంపిబి కుటుంబానికి చెందిన ఎవ్వరూ ఆ మరణ జాబితాలో చేరకూడదని మనం ఎంతగానో ప్రార్థిస్తున్నాం.

## ఐక్యంగా ప్రార్థిద్దాం:

- మిషనరీలు -శ్రీమతి అహోని అచుమి మరియు శ్రీమతి మనోరమ సుమంత్ (థైరాయిడ్ క్యాన్సర్) రెవ వినయ రాజ్ (బ్రెయిన్ క్యాన్సర్) శ్రీమతి సిప్పోరా జీవరత్న బిరో, శ్రీమతి మాలిక పాల్ రాజ్ మరియు శ్రీమతి మేరీ సెబాస్టియన్ (రొమ్ము క్యాన్సర్) శ్రీమతి ఎల్లా జెమే (గర్భాశయ క్యాన్సర్) శ్రీమతి లిస్సీ వవాచన్, శ్రీమతి వసంత సుగుమారన్,...) మిషనరీ బాలిక శ్రీ దేన్ సింగ్ గారి కుమార్తె లిజా మిరాకల్ తో పాటు మన ప్రార్థనా బృందాలలో లేక మిషను ఫీల్డ్‌లలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వాళ్ళందరకూ దేవుడు సంపూర్ణ స్వస్థత అనుగ్రహించుటకు.
- సంరక్షకులు మరియు కుటుంబ సభ్యులూ ఈ వ్యాధిగ్రస్తులకు దయ, జాలి, ప్రేమ, సహనం మరియు తగిన బలాలతో సేవా జాగ్రత్తలు తీసుకొనుటకు.
- ఆసుపత్రులకు పరిమితమైన వ్యాధిగ్రస్తులు- ధైర్యంతో ఈ క్యాన్సర్ తో పోరాడుటకు మరియు దేవుడు వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని తిరిగి సమకూర్చుటకు.
- క్యాన్సర్ వ్యాధి నివారణ మరియు చికిత్సలకు సంబంధించిన ప్రభావంతమైన మందులు శాస్త్రవేత్తల ద్వారా కొనుగొనబడుటకు, అవి అందుబాటు ధరలలో త్వరగా లభ్యమగుటకు మరియూ ఈ వ్యాధి నిర్మూలము గావించబడుటకు. దేవుడు ఈ వ్యాధిగ్రస్తులకు శాంతి సమాధానాలను, సహనాన్ని మరియు రేపటి కొరకైన నిరీక్షణను అనుగ్రహించుటకు.
- ఆసుపత్రులు మరియు ఆరోగ్య సంబంధిత వ్యవస్థలన్నీ ఈ వ్యాధిగ్రస్తుల నిస్సహాయతను సొమ్ము చేసుకోకుండా ఉండుటకు.
- ఇటువంటి మహమ్మారి బారినపడకుండా నేటి యువతరమంతా తగిన జాగ్రత్తలు తీసుకొనుటకు.
- ఈ వ్యాధిగ్రస్తులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆర్థిక భావోద్వేగాల అవసరాల్ని దేవుడు తీర్చుటకు.

ఈ నెలలో జరుపుకోబోతున్న ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం, మనందరికీ ఈ వ్యాధి గూర్చిన అవగాహన మరియు భారాన్ని మాత్రమే కాక, దాని బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల ు,ఉమ్మడిగా వ్యాధిగ్రస్తుల పట్ల తీసుకోవాల్సిన బాధ్యతలు, ఐక్యవిశ్వాసం దయా జాలులతో - వారికి ప్రార్థన మరియు ఇతోధిక సహాయ సహకారాలు అందించడానికి కూడా సహాయకరమవుతుంది భావిస్తున్నాం.

friends missionary prayer band

Whom shall I send? Who will go for us?

ARE YOU WILLING TO INVEST YOUR YOUTHFUL DAYS FOR CHRIST?

**Come & join the family of FMPB**



**MISSIONARIES WANTED**

A time to explore God's call!

**Eligibility Criteria:**

- Have you completed higher secondary (+2) or are you a graduate?
- Are you a bachelor or spinster who has completed 18 years of age and are below 30 years?
- Are you a married person aged 35 years or below?




*If yes, you are eligible!* **The opportunity before you:**

- Pioneer missionary • Church Planter • Medical Missionary
- Bible Translator • Missionary Teacher • Media Missionary

**Friends Missionary Prayer Band (FMPB)**
*Human Resource Department (HRD)*
29, High School Road, Ambattur, Chennai - 53
Email: hrd@fmpb.org / www.fmpb.co.in
044 2657 0404 / 2657 4343

# FINANCE DEPARTMENT




## FMPB Bank Account details for sending the offering through online transaction

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

**ICICI - A/c No. 602701216912** - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb@icici**

**SBI - A/c No. 10402752621** - IFS Code SBIN0000987 - Branch: Ambattur

**Indian Bank - A/c No. 406157474** - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

## QR Code
### facilities to send your offertory

**Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.**

## The Mirror of God

ద మిర్రర్ ఆఫ్ గాడ్ అనే ఈ శక్తివంతమైన, అంతర్దృష్టి ప్రేరక పుస్తకం, నేడు క్రీస్తుతో మనం కలిసి చేసే ఆత్మీయ పయనంలో ఎక్కడ నిలిచి ఉన్నామనే స్పష్టమైన ప్రతిబింబాన్ని చూపుతుంది. అపోస్తులుడైన యోహానుకు ప్రత్యక్షపరచబడిన ప్రకటన గ్రంథంలోని 2,3 అధ్యాయాల ప్రవచన సందేశాల ఆధారంగా రచించబడిన ఈ పుస్తకంలోని సందేశాలు ఆత్మీయ అద్దంగా నిలుస్తూ, దైవసత్య వెలుగులో విశ్వాసులు తమ అంతరంగ జీవితాలను పరిశీలించుకునేవిగా చేస్తాయి. ఆయా సంఘాలకు ఇవ్వబడిన ఆ సందేశం, విభిన్న-కాలాలు ఆత్మీయ పరిస్థితులు, కాలమాన స్థితుల్లో చెక్కు చెదరకుండా నిలబడి తన సందేశాన్ని ప్రతిబింబింపచేస్తూనే ఉంది.

ఈ పుస్తకంలో ఇవ్వబడిన అంతర్దృష్టి ప్రేరక అంశాలు, మీ ఆత్మీయాభివృద్ధికి మరియు ఆత్మీయ అంతస్తులోకి ఎదిగే మెట్టుగాను మరియు వ్యక్తిగతంగా మీరు దేవుడితో చేసే ప్రయాణంలోనూ, దైవరాజ్య విస్తరణలో మీరు అనేకులను నడిపించేందుకూ ఉపయోగపడతాయి ఈ పుస్తకం మీ పరిచర్యలోనూ, బృంద దైవ ధ్యానాల లోనూ విశేష వనరుగా ఉపయోగపడుతుంది.




**Price Rs.100/-**

# Trail Blazers

 

## మార్కస్ విట్మన్:
## త్యాగ సహిత కృపా జీవితం

డా. మార్కస్ విట్మన్ తెల్లవారుజామునే,"రై గడ్డి ప్రాంతం" గా పిలవబడే వాయిలాట్పు లో ఉన్న మిషను కాంపౌండ్ కు బయలుదేరాడు. ఆయన ఆ ప్రాంతానికి అడుగుపెట్టబోయే ఒక దశాబ్దం క్రితం అదంతా స్థానిక గిరిజన తెగలు, క్రూరమృగాలకు ఆలవాలంగా ఉండేది. విట్మన్ గారి ప్రయత్నాల అనంతరం, ఆ ప్రాంతమంతా వ్యవసాయ క్షేత్రాలు, పండ్ల తోటలు, పెంపుడు జంతువుల మందలు మరియు జొన్నపిండి మిల్లుల ప్రాంతంగా మారిపోయింది.

ఈ రూపాంతరత, లోతైన సాంస్కృతిక కయ్యానికి దారి తీసింది. ఆ ప్రాంతం ఒకవైపు స్థానిక అమెరికా గిరిజన తెగలైన కాయూస్ తెగవారి ఏడ్పులతో కప్పబడి ఉండేది. మరొక వైపు పాశ్చాత్య విస్తీర్ణతకు నిదర్శనంగా నిలిచే ఐదు పెద్ద వేగన్లతో నిండి ఉండేది.

ఈ ఇద్దరికీ మధ్య మార్కస్ మరియు నార్సిస్సా విట్మన్లు నిలబడ్డారు. వీరిద్దరూ వాయువ్య అమెరికా ప్రజలకు సువార్త అందించడానికై, న్యూయార్క్ పొలిమేర గ్రామాన్ని వదిలి వచ్చారు. వారు ఇక్కడికి వచ్చినప్పుడు, కొంతమంది కాయూస్ వారు వీరిని ఆహ్వానించారు. వారు మంత్రవాదాన్ని, హింసను, అక్కర్లేని చిన్నారులను బ్రతికుండగానే పూడ్చిపెట్టడాలనే సంప్రదాయాలను వదిలివేశారు. వారు వ్యవసాయాన్ని, పశుపోషణను, తమ కుటుంబాల పట్ల శ్రద్ధ- బాధ్యతలు కలిగి ఉండటాన్నీ నేర్చుకున్నారు.

డాక్టర్ మార్కస్ గారు, 1822 ఏప్రిల్ 9వ తారీఖున న్యూయార్క్ ఫెడరల్ హాల్లో జన్మించారు. ఆయన నేటి వాషింగ్టన్‌కు దగ్గరగా నివసించే కార్యూస్ ఇండియన్ల మధ్య మెడికల్ మిషనరీ గా పరిచర్య చేశారు. వీరి భార్య నార్సిస్సా, వివాహం కాకముందే తనను తాను దైవ పరిచర్యకు సమర్పించుకుంది. వీరిద్దరి వివాహం 1836లో అవగా, వీరు ఏబిసిఎఫ్ఎం వారి ద్వారా మిషనరీలుగా నియమించబడి, గ్రామీణ న్యూయార్క్ ను వదలి-ఎడ్లబండ్లు, నాటు పడవలు, గుర్రపు బగ్గీలపై మరియు నడుచుకుంటూ రాకీ పర్వత సానువుల్లో ఉన్న, వాలావాలాలో తమ మిషను క్షేత్రాన్ని మే 25వ తారీఖున ఏర్పాటు చేసుకున్నారు.

**వైద్య పరిచర్య:** కాయూస్ తెగలోని వారందరూ మంచివారేం కాదు. ఆ తెగలో మశూచి విపరీతంగా విస్తరించడంతో వారికి విట్మన్ల పట్ల ఉన్న భయం- అనుమానాలు విపరీతంగా పెరిగిపోయాయి. తెల్లవారిలో కంటే స్థానిక తెగల వారిలో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న కారణంగా వాళ్ళలో అనేకమంది చనిపోయారు. అయితే వారందరూ, విట్మన్ చేసిన విష ప్రయోగం వల్లే తమ వారందరూ చనిపోయారని అనుకున్నారు. ఎందుకంటే, వారు అప్పటికే విట్మన్ స్థానిక తోడేళ్లకు విషమిచ్చి చంపడాన్ని చూసి ఉన్నారు కాబట్టి. విట్మన్ తీవ్రంగా ప్రయత్నించినా వాళ్ళలో అనేకులు చనిపోయారు. కాయుష్ వారి ఆచారం ప్రకారం, ఒకవేళ వైద్యం చేసే వ్యక్తి గనుక వైద్యంలో విఫలమైతే, వారు అతన్ని చంపేయాలి. దానితో స్థానిక తెగల వారు డాక్టర్ పై పగ తీర్చుకోవాలనుకున్నారు. క్రమంగా ఆ ప్రాంతంలో తెల్ల వారి సంఖ్య పెరుగుతూ ఉండటం, వారు తమ ప్రాంత భూముల్ని, గుర్రాల్ని యథేచ్ఛగా తీసుకోవడం కారణంగా కూడా స్థానిక తెగల వారిలో ఆగ్రహావేశాలు పెరగసాగాయి. ఇటువంటి భయంకర పరిస్థితుల్లో తామున్నామని తెలుసుకుని కూడా విట్మన్లు తమ నిబద్ధత నుండి వెనుతిరిగిపోలేదు. పైగా వారు అక్కడ ఒక ఆసుపత్రి, పాఠశాల, అనాథ శరణాలయాల్ని

కూడా స్థాపించారు
అప్పటికే విట్మన్లు తమ సంపద, ఇళ్లు, కుటుంబాన్ని, స్నేహితులను చివరికి తమ ఆరోగ్యాన్ని సైతం మిషను పరిచర్యకై పోగొట్టుకున్నారు. అంతేకాదు, వారి ఏకైక, రెండు సంవత్సరాల ఆలిస్ క్లారిస్సా వాలావాలా నదిలో పడి మునిగి చనిపోయింది. ఇంత జరుగుతున్నా విట్మన్లు కా-యూస్ ఇండియన్ల పై ప్రేమతో తమ జీవితాలను ఫణంగా పెట్టడానికే సిద్ధపడ్డారు.

**నరమేధం:** 1847 నవంబర్ 29వ తారీఖున నార్సిస్సా ను ఇంటికి పంపించి, ఆమె స్థానంలో హాస్పిటల్ లో ఉన్న, స్థానిక మరియు తెల్లజాతీయుల పిల్లల బాధ్యతలు చూస్తున్నాడు మార్కస్. వారిద్దరికీ అవే తమ చివరి క్షణాలని ఏమాత్రం తెలియదు. ఆ సమయంలో కాయూస్ తెగ నాయకుడు మరి కొంతమంది కోపోద్రేక యువకులతో కలసి వైద్యం నిమిత్తం మిషన్ హౌస్ ముందు నిలబడ్డాడు. మార్కస్ విట్మన్ దయతో అతను గురించి మందుల సంచిని అందుకోవడానికి వెళ్ళాడు. అప్పుడు తొమహాక్ గా పిలవబడే ఒక గొడ్డలి, వెనక నుండి విట్మన్ ను చీల్చివేసింది. వెంటనే అక్కడ తుపాకీ శబ్దాలు వినపడ్డాయి.

తుపాకి శబ్దాల విన్న నార్సిస్సా తన క్షేమం గురించి కాక, అక్కడ ఉన్న అనాథ బాలికల క్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని, హోమ్ లో ఉన్న బాలికలందరినీ ఒక చోట చేర్చి, తలుపు గడియ వేసింది. తుపాకీ గుండ్ల నుండి తప్పించుకోవడానికి ఆమె ఎంతో ప్రయత్నించినా చివరికి ఒక తుపాకీ గుండు కిటికీ నుండి వచ్చి ఆమె భుజాన్ని తాకింది.

బయట , తూర్పు నుండి వచ్చిన తెల్లవారిందరినీ చంపేస్తున్నారు. ఆ సమయంలో పరిచర్య విద్యార్థి అండ్రూ రోజర్ కాంపౌండ్ బయటికి వచ్చి, లోపల ఉన్న వారిని కాపాడడానికి ప్రయత్నం చేస్తున్నాడు. అతను తీవ్రంగా గాయపడినప్పటి నార్సిస్సా మరియు బాలికలను చర్చిపై భాగ లాఫ్ట్ గదిలో ఉంచి, ఒక గంట పాటు విరిగిన తుపాకీ బేరల్ తోనే చొరబాటు దారలను నిలువరించగలిగాడు.

చివరికి, క్షేమంగా పంపిస్తావని తప్పుడు ప్రమాణాలతో మోసం చేయబడిన నార్సిస్సా బయటికి వస్తూ చనిపోయిన తన భర్తను ప్రేమ విశ్వాసాలను అభయంగా ఇచ్చిన దేవుని నుండి ముందుకు కదలసాగుతూ ఉండగానే కొన్ని తుపాకీ గుండ్లు ఆమెను చంపేశాయి.

నార్సిస్సా, తాను చనిపోయేవరకు ప్రజల శ్రేయస్సు కొరకే తన నర్సింగ్ మరియు విద్యాబోధనను వినియోగిస్తూ తన విశ్వాసాన్ని అందరికీ పంచింది.

తగిన శక్తి గల వారిని చంపుతూ, ఆ తర్వాత కూడా ఈ నరమేధం కొనసాగింది. స్త్రీలను, చిన్నారులను ఒక నెల రోజులు పాటు ఉంచుకుని, హింసించి, డబ్బు తీసుకున్న తర్వాతే వారిని విడుదల చేయటం జరిగింది. ఇవన్నీ అనేక నాటకీయ పరిణామాలు తర్వాత మాత్రమే జరిగాయి.

అనేక సంవత్సరాల తర్వాత విట్మన్ నరమేధానికి సంబంధించిన దోషులకు శిక్ష పడింది. వారిలో కొంతమందిని బ్లూ మౌంటెన్స్ వద్ద కనుక్కొని, క్రిస్టియన్ నెజ్ పెర్స్ నా-యకుడు పోరాటంలో చంపేశాడు. ఐదుగురికి మరియు కొంతమంది స్థానిక అమెరికా తెగలవారికీ న్యాయ తీర్పు ద్వారా ఉరి వేయడం జరిగింది.

**త్యాగఫలం:** ఇంత జరిగిన తర్వాత, మరి విట్మన్ల బలియాగం బలిదానం వ్యర్థమైపోయిందా? ఏమాత్రం కాలేదు. వాయిల్పాటు, ఎంతో సుదూర భూభాగమైనప్పటికీ, విట్మన్ కుటుంబ మరణాల కారణంగా, అది తూర్పు పత్రికల ముఖ శీర్షికలకు చేరింది. నశించిపోతున్న ఆత్మల పట్ల భారం అమెరికాలో ఉవ్వెత్తున ఎగిసింది. విట్మన్ల ధైర్యసాహసాల ప్రేరణలతో అనేకమంది యవ్వనస్తులు క్రీస్తు పరిచర్యకు తమను తాము సమర్పించుకున్నారు.

విట్మన్ కుటుంబానికి దగ్గర స్నేహితుడైన హెన్రీ స్పాల్డింగ్, వారు చనిపోయిన అదే ప్రాంతానికి వచ్చి, పరిచర్యను తిరిగి ప్రారంభించి, కాయూస్, నెజ్ తెగల వారి మధ్య విశేషమైన ఆత్మీయ పంటను కోయగలిగారు. ఆ సమ-యంలో తిమోతి అనే కాయూస్ తెగ ముఖ్య నాయకుడు విశ్వసనీయ క్రైస్తవుడయ్యాడు. ఆ ప్రాంతంలో ప్రారంభించిన చర్చి నేటికీ నిలిచి, విట్మన్ల త్యాగభరిత చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తూనే ఉంది.

అమెరికా రాజధానిలో ఒక చేత్తో బైబిల్ ను మరొక చేత్తో వైద్య సంబంధిత తోలు సంచిని పట్టుకుని, మిషను జీవితానికి మాదిరిగా మార్కస్ విట్మన్ విగ్రహం నిలబడి ఉంటుంది. అతని భద్రతా వైద్యాలను అనేకమంది తృణీకరించినప్పటికీ, కృపతో అతను చేసిన త్యాగభరిత పరిచర్య వ్యర్థమైపోలేదు.

మార్కస్సైతే తన చేతిలో ఒక బైబిల్, మరొక చేతిలో వైద్య పరికరాలకు సంబంధించిన సంచిని పట్టుకుని, తన జీవితాన్ని సైతం ఫణంగా పెట్టి అనేకుల రూపాంతరతకై పరిచర్య చేశాడు. మరి నేడు నీ చేతిలో ఏముంది? ఈ రోజు మీ చేతుల్లో ఉన్న- ధనం, విద్య, తలాంతులు, సమయాలను దైవ పరిచర్య కోసం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నావా? ఇవన్నీ దైవ రాజ్య పరిచర్యలో మదుపు చెయ్యి. దానిని దేవుని ఉద్దేశాల కొరకు అప్పగించు.

GO INTO ALL THE WORLD AND PREACH THE GOSPEL TO ALL CREATION

**friends missionary prayer band**

## To tend the olive shoots- the second generation believers

# WANTED Teachers

# WE ARE HIRING

## PASSIONATE AND QUALIFIED TEACHERS

**School at Jharkhand (Pandeni)**
Mathematics / Hindi / History / PET

**School at Gujarat (Jhawda)**
Physics / Chemistry

### WHY JOIN US?

- It is an opportunity to serve our Lord Jesus Christ through your profession for a few years in your lifetime
- This is an investment for The Lord's Kingdom's sake in the life of young believers.
- An opportunity to transform communties by giving good education to them.

### WHO CAN APPLY

- A candidate who is born again and with a Missionary heart who are willing to stay on campus
- A candidate with good knowledge of the subject
- A candidate with a good communication skill in English

Join our team as we are involved in shaping the future of the children from the marginalised society!



**Salary for Teachers**

Any UG degree with BEd. - Rs.25000/-
Any PG degree with BEd - Rs. 27000/-

Send your Resume to the HRD
**hrd@fmpb.org**

*For further details please contact:* **FMPB**, 29, High School Road, Ambattur, Chennai 53. ☎ 044-26570404 / 26573353

# మత్య

# సంఘ చరిత్ర

## తేలో ఫీల్డు

సంతాళ్ సాహిబ్ గంజ్ ప్రాంతం



రచయిత: **రెవ ఎల్. మాసిలామణి**

### సాధారణ వివరాలు

మతియా అనే ఈ మధ్యస్థ గ్రామం, జార్ఖండ్ రాష్ట్ర సాహిబ్ గంజ్ జిల్లా, బొరియోబ్లాకు లో ఉంటుంది. భారత రాజ్యాంగ పంచా- యతీ రాజ్ చట్టం ప్రకారం, ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచ్ (గ్రామ పెద్ద) ద్వారా ఈ గ్రామం పరిపాలించబడుతూ ఉంటుంది. మతియా గ్రామా పంచాయతీని బడా రక్సోయిన్ అని పిలుస్తారు. మతియా గ్రామ అక్షరాస్యతా శాతం జార్ఖండ్ రాష్ట్ర పోలిస్తే ఎంతో తక్కువ. మతియా గ్రామంలో అత్యధిక శాతం అంటే 46.09% శాతం మంది షెడ్యూల్డు తెగలకు చెందినవారు నివసిస్తున్నారు. ఇక్కడ షెడ్యూల్ కులాల వారెవరూ లేరు. ఈ గ్రామం, తేలో మిషను ఫీల్డ్, బిష్ణుపూర్ పాస్టరేట్ పరిధిలో ఉంటుంది.

ప్రారంభం

1993 అక్టోబర్ 15 నుండి డిసెంబర్ 31 వరకూ శ్రీ సుధాహరన్ కుటుంబం మరియు శ్రీ ఫ్రాంక్లిన్ గార్ల కుటుంబాలు బొరి యోలో నివసిస్తూ శ్రీ ఇలియాస్ గారి ద్వారా సంతాళీ భాష, వ్యాకరణాలను నేర్చుకోవడం ప్రారంభించారు. ఆ తరువాత సంతాళీ భాషను మాట్లాడడానికి వారు బడీతోలా గ్రామానికి పంపబడ్డారు. అక్కడ వారు సహో. జబరాజ్ గారి ద్వారా 1994 జనవరి, ఫిబ్రవరి నెలలో సంతాళీ భాషను మాట్లాడటం ప్రారంభించారు. 1994 మార్చి చివరి నాటికి, సహో. ఫ్రాంక్లిన్ గారికి కతువా, సహో. సుదాహరన్ గారికి తేలో మిషను ఫీల్డ్‌ల పరిచర్య అప్పగించడం జరిగింది.

ఆవిధంగా 1994 మార్చి 1వ తారీఖున, ఈ ఫీల్డ్ పరిచర్యకై తెరవబడింది. ఇక్కడ మొట్టమొదట పరిచర్య చేసిన వారు మిషనరీ సుధాహరన్ గారి కుటుంబం. తరువాత స్థానిక సువార్తికుడు జోహాన్ హన్స్‌డా గారు ఈ కుటుంబంతో జత కలిశారు. వారు, బొరియాలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని పరిచర్య చేస్తూ ఉండేవారు. ఆ తర్వాత వారిరువురూ ఖేర్వా గ్రామానికి వెళ్లి, అక్కడ ఒక అద్దె ఇంట్లో నివసించడం ప్రారంబి ంచారు. ఆ సమయంలో, మిషనరీ సుధాహరన్ గారి ద్వారా, అంటే 1994లో మతియా గ్రామానికి సువార్త అందించబడింది.

### ఎఫ్ఎంపిబి పరిచర్య

ఈ గ్రామ మొట్టమొదటి విశ్వాసులు- సామ్యూల్ సోరేన్ ( గతంలో సామాయ్ సోరెన్) వీరి భార్య, ఎలిజిబెత్ ముర్ము. ఈ దంపతులిద్దరూ క్రీస్తుని అంగీకరించి మిషనరీ సుధాకరన్ గారి ద్వారా, 1996 ఆగస్టు 21వ తారీఖున బాప్తిస్మాలు పొందారు. వివాహమైన 6 సంవత్సరాల తర్వాత దేవుడు



ఎలిజిబెత్ ముర్ము

వారికి ఒక కుమారుడిని అనుగ్రహించారు. ఆ సమయంలో, 7 కుటుంబాలకు చెందిన సుమారు 30 మంది వారితో పాటు బాప్తిస్మం తీసుకున్నారు. ఆ తరువాత, అనేకుల ప్రార్థనల కారణంగా కురు సోరేన్ కు తేలుకాటు నుండి స్వస్థత కలిగింది, అలాగే ఎలిజిబెత్‌కూ తీవ్ర కాలిగాయం నుండీ స్వస్థత కలిగింది. తద్వారా గ్రామంలోని అనేకులు క్రీస్తును అంగీకరించారు.

## ఆరాధన

నాలుగు సంవత్సరాల పాటు, ఆరాధన డేనియల్ సోరెన్ గారి ఇంటి షెడ్డులో నిర్వహించడం జరిగింది. అది మంఝీ తోలాలో ఉంటుంది. ఈ ఆరాధన కు సుమారు 35 మంది వరకూ హాజరవుతారు. ఎలిజబెత్ ముర్ము గారి తండ్రిగారైన సౌల్ ముర్ము గారు ఈ ఆరాధన నిర్వహిస్తూ ఉండేవారు. ఆయన సిఎన్ఐ సంఘ విశ్వాసి. ఎలిజబెత్ భర్త, మరొక మతానికి చెందిన వారు కావడంతో అతని కుటుంబ సభ్యులందరూ బాప్తిస్మం తీసుకున్నారు. ఆ తర్వాత విశ్వసుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో ఆరాధన జహెర్‌తోలా కు మార్చబడింది.

## చర్చి నిర్మాణం

చర్చి నిర్మాణ స్థలాన్ని బర్నబాస్ ముర్ము గారు దేవునికి సమర్పించారు.

వారి సాక్ష్యం: మత్య గ్రామస్థుడనైన నా పేరు బర్నబాస్ ముర్ము. విశ్వాసుల సంఖ్య పెరుగుతూ ఉండటంతో నేను 3 నుండి 4 కత్తాల స్థలాన్ని మందిర నిర్మాణానికి సమర్పించాను. అంతకుముందు త్రాగుబోతులు మరియు గ్రామ పెద్దలూ



బర్నబాస్ ముర్ము

గ్రామస్థుల్ని గురువుల వద్దకు నడిపించేవారు. వారు క్రైస్తవుల ను అడ్డుకుంటూ ఇక్కడి మొట్టమొదటి విశ్వాసి శామ్యూల్ సోరెన్ గారి మామ గారిని చంపటానికి కూడా ప్రయత్నించారు. ఒకసారి మా నాన్నగారికి తీవ్ర అనారోగ్యం సోకింది. అనేక బలులు సమర్పించినప్పటికీ అదే వ్యాధితో మా బంధువు ఒకరు చనిపోయారు. "జీవితంలో అనేక శ్రమలు ఉంటాయి. కానీ, నీకు శాంతి సమాధానాలు ఉంటాయి"అనే క్రైస్తవ గీతం నన్ను, నా కుటుంబాన్ని ఎంతగానో స్పృశించింది. దానితో మేమందరం క్రైస్తవులమయ్యాం. ఇప్పుడు మేము చేసుకుంటున్న వ్యవసా-యంలో, మాకు చాలా మంచి పంటలు పండుతున్నాయి. నేను గ్రామ పెద్దగా ఎన్నుకోబడ్డాను మరియు సంఘ పెద్దగా ఉంటూ సంఘాన్నీ నడిపిస్తున్నాను.

2006లో ప్రారంభమైన ఇక్కడి చర్చి నిర్మాణానికి ఎటువంటి అవరోధాలూ ఎదురవ్వలేదు. అయితే, ఇక్కడి అధ్వాన్న రోడ్ల కారణంగా నిర్మాణానికి అవసరమైన వనరులను ఇక్కడికి చేర్చడం ఎంతో కష్టమైపోయింది. కాంక్రీట్ పైకప్పుతో నిర్మించబడిన ఈ పక్కా చర్చిని నిర్మించడానికి విశ్వాసులు ఎంతో సహాయ సహకారాలు అందించారు. వారు 60 రూపాయలు కూలీ వస్తున్న దినాలలో, 30 రూపాయలు కూలీకే పనిచేసి, మందిరాన్ని పూర్తి చేశారు. ఆ సమయంలో మన మిషనరీ జీవన్ రంజన్ గారు ఈ నిర్మాణ పనులను దగ్గరుండి చూసుకున్నారు. 2007 ఏప్రిల్ 20వ తారీఖున ఈ మందిరం రెవ. దేవదాసు గారి ద్వారా దైవ మహిమార్థం ప్రతిష్టించబడింది.

## మందిర ప్రతిష్ట

2009 అక్టోబర్ నెలలో మత్య చర్చికి దాతృత్వం వహించిన శ్రీ స్టీఫెన్ రాజు గారు కేరళ నుండి ఇక్కడికి విచ్చేశారు. ఇక్కడ విశ్వాసులు వారికి ఎంతో చక్కటి ఆదరణతో కూడిన స్వాగత ఏర్పాట్లు చేశారు. మంది ప్రతిష్టకు 400 మందికి పైగా హాజర-య్యారు. ఈ ప్రాంతానికి చెందిన ఐదు తోలాలకు చెందిన విశ్వాసులు, కువ్వల్ నుంచి వచ్చిన 5 కుటుంబాలకు చెందిన వారు, స్థానిక 20 నుండి 50 మంది విశ్వాసులూ అనే మూడు రకాల ఆహుతులు ఈ కార్యక్రమ నిర్వహణను బట్టి ఎంతో సంతోషించి, దేవుని మహిమ పరిచారు. ఆ రోజున, ఆరాధనను సంఘ పెద్దలైన బర్నబాస్ ముర్ముగారు, ఇమ్మానుయేల్ కిస్కు గార్లు ముందుండి నడిపించారు. ఈ సంఘానికి సువార్తికులు ప్రతీనెలా ఒకసారి వస్తారు, మిషనరీలు సంవత్సరానికి 3-4 సార్లు దర్శిస్తారు. గత సంవత్సరంలో 2 కుటుంబాలు బాప్తిస్మం పొందాయి. సంఘ కానుకలుగా -కృతజ్ఞతా కానుకలు, స్వస్థతా సాక్ష్య సమర్పణలు, ప్రథమ పంటల సమర్పణలు, దశమ భాగాలు మరియు గుప్పిళ్లనిండా బియ్యాన్నీ ఇస్తారు.

## స్వస్థత సాక్ష్యాలు

- నా పేరు ఎలిజబెత్ ముర్ము (గతంలో సంజాళీ ముర్ము), నాకు తీవ్రమైన కాలి గాయం జరిగింది. స్వస్థత కై, స్థానిక ఓజా (మంత్రవాది) వద్దకు వెళ్లాను. అప్పుడు ఆయన వివాహం జరగకుండా మీ ఇద్దరూ కలిసి జీవిస్తున్నారు కాబట్టి, దురాత్మ మిమ్మల్ని శిక్షిస్తోంది అని తెలుపుతూ, స్వస్థతకై ఎంతో విలువైన జంతువును బలి ఇవ్వాలని అన్నాడు. ఆ బలి వెల భారాన్ని భరించలేక, నేను ఎంతో నిస్సహాయతకు గురయ్యాను. అప్పుడు నేను క్రీస్తు సువార్త విని, ఆయన్ని విశ్వసించి, నా రక్షకునిగా అంగీకరించాను. మిషనరీలు నా కొరకు ప్రార్థించిన మీదట నాకు సంపూర్ణ స్వస్థత కలిగింది.
- 1997 డిసెంబర్ 13వ తారీఖున మతియా గ్రామ మార్తీనా, మన మిషనరీల ఇంటిని సందర్శించి, తనకు ఛాతీలో ఒక కణితి ఉందనీ, అది తనను ఎంతో బాధిస్తోందని తెలి-యజేసింది. డాక్టర్ల వద్దకు వెళ్లి చికిత్స తీసుకోమంటారా అనే సలహా కోరింది. అప్పుడు మన మిషనరీ, మన

గ్రామ విశ్వాసుల ప్రార్థన ద్వారా స్వస్థత కలుగుతుంది అని తెలియజేసి, ఆమెకై ప్రార్థించి, ఇంటికి పంపేశాడు. మరుసటి శనివారం ఆమె గ్రామ విశ్వాసులతో కలిసి ప్రార్థిస్తూ ఉన్నప్పుడు, తనకు సంపూర్ణ స్వస్థత కలిగిందని మన మిషనరీలకు తెలియజేసింది.

- శిబూసోరెన్ మరియు అతని భార్య మకు హన్స్డక్ లు, సఫా ధర్మాన్ని అనుసరించేవారు. వారు సూర్యుడ్ని మరియు ఇతర దేవీ దేవతలను పూజిస్తూ, మాంసం ఉప్పు ను తినడం మానేశారు. వారి పాపాలన్ని గంగా నది కడిగేస్తుందని నమ్ముతూ ఉండేవారు. అయితే వారిని దురాత్మ తీవ్రంగా వేధిస్తూ ఉండేది, వారిని ఆహారం ముట్టనిచ్చేది కాదు. ఉత్తరప్రదేశ్ నుంచి తిరిగి వచ్చిన వారి కుమారుడు, వారికి ఈ ధర్మం వలన ఏమాత్రం స్వస్థత దొరకదని తెలియజేస్తూ, స్వస్థతకై క్రీస్తుని అంగీకరించమని ప్రాధాయపడుతూ ఉండేవాడు. మొదట్లో వారు ఎంతో కోపంతో నిరాకరించినా, చివరకు ప్రార్థన చేయించుకోవడానికి అంగీకరించారు. మన సువార్తికుడు జోహాన్ హన్స్డా, వీరి కొరకు రెండుసార్లు ప్రార్థించారు. ఆ తర్వాత వీరు తమ కోపాన్ని పూర్తిగా వదిలిపెట్టి, ఆహారం తీసుకోవడం ప్రారంభించారు మరియు దురాత్మ నుండి కూడా విడుదల పొందారు. 29.06.1998 న వీరు క్రీస్తును బహిరంగంగా అంగీకరించారు.
- బర్నబాస్ ముర్ము క్రీస్తును అంగీకరించి, విశ్వాసంతో ప్రార్థించగా అతని గ్రుడ్డి ఎద్దుకు చూపు వచ్చింది.

## ఈ ఫీల్డు లో పరిచర్య చేసిన మిషనరీలు

ఈ మిషన్ ఫీల్డ్ పదనిర్దేశక మిషనరీ సుధాహరన్ గారు ఇక్కడ 1995 నుండి 1999 వరకు పరిచర్య చేశారు. ఆ తర్వాత జీవన్ రంజన్ గారు 1999 నుండి 200 వరకూ, సిహెచ్ జాన్ గారు 2007 నుండి 2011 వరకూ పరిచర్య చేశారు. 2011 నుండి కెన్నెడీ సింగ్ గారు ఇక్కడ పరిచర్య చేస్తూ ఉన్నారు.

చిరు సమూహ పరిచర్య

ఈ చిరు సమూహ పరిచర్య, 2004వ సంవత్సరంలో జెట్ తోలాలో మార్టీనా సోరెన్ గారి ద్వారా ప్రారంభించబడింది. మంగళవారం ,శుక్రవారం నిర్వహించబడే ఈ కూడికలో, రెండు గంటల పాటు మన మిషనరీలు సువార్తికులు వ్యాధిగ్రస్తులు మరి యు వారి కుటుంబాల కోసం ప్రార్థనలు చేస్తారు. ఆ తర్వాత, గృహ దర్శనాలు చేస్తూ సువార్తను అందరికీ పంచుతారు మరి యు అనేకుల కొరకు ప్రార్థిస్తారు. తత్ఫలితంగా అనేక స్వస్థతలు కలుగుతున్నాయి మరియు క్రీస్తు మందలోకి అనేకమంది చేరుతున్నారు.

## నీటిపారుదల పథకం

2017 మే నెలలో డాక్టర్ ఎడ్వర్డ్ రాజా గారి సూచనల మేరకు మతియా గ్రామంలో ఒక నీటిపారుదల పథకాన్ని పూర్తి చేయడం జరిగింది. ఆ తర్వాత ప్రభుత్వం వారు మతియా మరియు చుట్టుపక్కల గ్రామాలలో ఒక ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. డాక్టర్ రాజా గారు, మన విశ్వాసులందరినీ ఆ పథకంలో పాల్గొనమని సూచించడంతో, అందరి ఐక్య కార్యాచరణ కారణంగా ఆ పథకం విజయవంతమైంది. ప్రభుత్వ అధికారులు దీన్ని సందర్శించి ఆ విజయాన్ని బట్టి తమ హర్షాన్ని ప్రకటించారు మరియు ఆ పథక అమలులో మన మిషనరీల పాత్రను మరియు వారి సహాయ సహకారాల ద్వారా సంతాల్, మాల్టో గ్రామాలకు జరుగుతున్న లబ్ధిని కొనియాడారు.

## ఆశీర్వాదాలు

దేవుడు ఇక్కడ- 56 ప్రార్థన బృందాలను, 26 ఆరాధనా బృందాలను అనుగ్రహించారు మరియు మూడు చర్చ్ లు నిర్మాణంలో ఉన్నాయి. 5 గురు స్థానిక సువార్తికులు మరియు వారి కుటుంబాలు మరియు 84 సంఘ పెద్దలు మరియు వారి కుటుంబాలు ఈ ప్రాంతంలో ఎంతో విశ్వాస్యతతో పరిచర్య చేస్తున్నారు. ఇక్కడ ఉన్న 2 డే-కేర్ సెంటర్లలో సుమారుగా 163 మంది చిన్నారుల విద్యాభ్యాసం చేస్తున్నారు.

## ప్రార్థనాంశాలు

1. ప్రస్తుతం జరుగుతున్న పరిచర్య ద్వారా, ఈ ప్రాంతంలోని ప్రతీ గ్రామానికీ సువార్త అందించబడుటకు.
2. ప్రాథమిక అవసరాలైన -సురక్షిత త్రాగునీరు, విద్యుత్తు, సరైన రోడ్లు, ప్రాథమిక వైద్యం, విద్య వంటివి ఇక్కడి గ్రామాలకు ప్రభుత్వం ద్వారా అందుటకు.
3. మలేరియా, టైఫాయిడ్, క్షయ, కాలా అజార్ వంటి వ్యాధుల నుండి కాపుదల కొరకు.
4. జీవనోపాధి కొరకు పురుషులందరూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి పోతూ ఉండగా, స్థానికంగా ఉద్యోగాలు లభించుటకు, కుటుంబ సభ్యులందరిలో ప్రేమాభి మానబంధాలు నిలిచి ఉండుటకు.
5. యవ్వనస్థులందరిలో ఆత్మీయ ఉజ్జీవం వచ్చి, రెండవ తరం సంఘ నాయకులు తయారవుటకు.
6. పోషకాహార లోపం వల్ల సంభవిస్తున్న చిన్నారుల, యవ- నస్తుల మరణాలు ఆగిపోవుటకు.
7. మద్యపానం నుండి ఈ ప్రాంత ప్రజలందరి సంపూర్ణ విడుదల కొరకు




## Administrative Officers Child Care



**Qualification** Master of social work (MSW / Postgraduate)
Must have known Hindi

**Experience** Minimum 2 years of experience in child welfare, counselling or community development (freshers / interns with passion and aptitude may also apply).

**Where** Placement in North India

**About us** We are a faith- based, non-profit organisation committed to the holistic development of children and youth, nurturing them with love, care and opportunities for a brighter future.

**How to apply** Apply on or before 20th February 2026 to **hrd@fmpb.org**




**Location:** Ambattur, Chennai

**Type:** Full-time

**Experience:** Minimum 5 years

**Eligibility:** Born-again Christian

## MEDIA PERSONNEL

**Requirements**:
Proficient in handling cameras
Working knowledge of Final Cut Pro (FCP), Adobe Premiere Pro, and After Effects

## GRAPHIC DESIGNER

**Requirements:**
Well versed in Adobe Photoshop, InDesign, and CorelDRAW

**How to Apply:** Kindly send your resume to:
communication@fmpb.org, media@fmpb.org Contact: **98419 73020**

**1**
**ఫిబ్రవరి**
ఆదివారం

*పుట్టిన రోజు*

బెంజమిన్ జ్యోతి, అరోన్‌సింగ్ నర్జారీ, ఎం. శంకర్,
శ్రీమతి కాంతిదేవి శివశంకర్

# జమ్మూ

## ధర్

### లుంజలాల్ సాంగ్‌థాట్ &
### మేరీ నెంగ్నేకిమ్

సువార్త పట్ల లక్ష్మి మరియు ఆమె కుటుంబం ఆసక్తి చూపుతున్నందుకు. ప్రంశివ అందుకున్న మంచి సలహా వలన అతను చర్చి ఆరాధన సేవలు మరి యు ప్రార్థన సహవాసాలకు క్రమం తప్పకుండా హాజరవుతున్నాడు. క్రిస్మస్ కార్యక్రమాలన్నీ సజావుగా మరియు ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించగల్గినందుకు.

బిమల్ ప్రకాష్ దేవుని ప్రేమతో తాకబడాలని. చర్చి ముందు మరొక విశ్వాసం యొుక్క ప్రార్థనా స్థలం ఉండటం వల్ల కొత్త విశ్వాసులు భయపడుతున్నందున ప్రభువు వారి హృదయాలలో భయాన్ని తొలగించునట్లు. ఈ ప్రాంతంలో పరిచర్య చేయడానికి స్వచ్ఛంద సేవకులు కొరకు. ఇటీవల తన భర్తను కోల్పోయిన కొత్త విశ్వాసి సరోజీకి దైవిక ఓదార్పు లభించాలని మరియు ఆమె భూమి చుట్టూ ఉన్న సమస్యల నేపథ్యంలో ఆమెకు న్యాయం జరగాలని.

## రాంనగర్

### జాన్ ఎజుంగ్ & లిబెని జామి

మూడు కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించాము. రెండు ప్రదేశాలలో నిర్వహించిన స్వస్థత ప్రార్థన సమావేశాలు మరియు మూడు ప్రదేశాలలో జరిగిన పిల్లల బైబిల్ క్లాస్‌లను బట్టి. తప్లాల్ గ్రామంలో క్రిస్మస్ కార్యక్రమం సజావుగా మరియు ఎటువంటి ఆటంకాలు లేకుండా జరిగింది. దేవుని కృప వలన విశ్వాసి అశోక్ యొక్క కుమారుడు విదేశానికి వెళ్ళడానికి వీసాను పొందగలిగాడు.

బైబిల్‌ను తగలబెట్టి తన కుటుంబంలో అనేక ఇబ్బందులను కలిగించిన రాజ్ కుమార్ భార్య పశ్చాత్తాపం మరియు పరివర్తన కోసం. సువార్తకు ఆసక్తిగా స్పందిస్తున్న తప్లాల్ గ్రామంలోని సమీర్ ప్రజా సమూహానికి చెందిన సంజయ్ కుమార్ ప్రభువైన యేసుక్రీస్తుపై నిజమైన విశ్వాసంలోకి నడిపించబడాలి. రాంనగర్ ఫీల్డ్‌లో ఆరాధన నిర్వహించడానికి తగిన స్థలం కొరకు. సువార్తను వ్యతిరేకించే వారి నిఘాలో నివసిస్తున్న మన మిషనరీ కుటుంబాలపై దేవుని నిరంతర రక్షణ కొరకు. రాంనగర్ తాలూకాలోని ప్రజలందరూ మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రేమతో తాకబడాలి మరియు సువార్తకు వ్యతిరేకంగా ఉన్న అన్ని వ్యతిరేకతలు ఆగిపోతాయి.

**2**
**ఫిబ్రవరి**
సోమవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి వసంతరాణి జార్జ్, శ్రీమతి రోషిలా మోచాహరి, శ్రీమతి జాయ్సి శోభన పాన్ అగస్టిన్, మార్కస్ మాల్టో, శ్రీమతి మణిని బెబర్త అస్తబన్, ఎస్. జోసఫ్ కిరుబాకరన్

# హిమాచల్ ప్రదేశ్

## కర్సోగ్

### పవన్ కుమార్ & ప్రభాషిణి దేవి

ప్రార్థన మందిరం నిర్మించడానికి తన భూమిని ఉదారంగా ఇచ్చిన సునీల్. రక్త సమస్యల నుండి స్వస్థత పొందిన సప్న. శస్త్రచికిత్స అవసరం లేకుండా మూత్రపిండాలలో రాళ్ల నుండి స్వస్థత పొందిన శాంతారాం. దేవుని దయ ద్వారా విశ్వాసులలో ప్రబలమైన ఐక్యతను బట్టి.

స్వప్న కుమారుడు ఆశిష్ చెవి నొప్పి మరియు గొంతు వాపు నుండి స్వస్థత కొరకు. ప్రీతికి సురక్షితమైన కాన్పు కొరకు. సునీత కుమారుడు దక్ష్ కడుపు నొప్పి నుండి స్వస్థత కొరకు. కేశి తన పీడకలల నుండి విముక్తి పొందాలని. బసంత్‌పూర్‌లో త్వరలో ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రార్థన మందిరం నిర్మించబడునట్లు. స్థానిక సువార్తికుడు సందీప్ కుటుంబాన్ని ప్రభువు గొప్పగా పరిచర్యలో ఉపయోగించుకోవాలని. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మన మిషనరీ సోదరుడు సీతేంద్ర కుమార్ త్వరగా మరియు పూర్తిగా కోలుకోవాలని.

# పంజాబ్

## బటిండా

### సంజీబ్ ఆనంద్ & ప్రస్తుత

ఏడు ప్రదేశాలలో నిర్వహించిన క్రిస్మస్ ప్రోగ్రాంలను బట్టి. ప్రమాదంలో తుంటికి గాయమైన బంధసింగ్ ప్రార్థనల ద్వారా బాగా కోలుకుంటున్నందుకు. సాతాను బానిసత్వం నుండి విముక్తి పొందిన రామన్ కౌర్‌ను బట్టి. గుండె జబ్బు మరియు ఉబ్బసంతో బాధపడుతున్న ఇక్బాల్ సింగ్ కు మంచి వైద్యం అందుతోంది.

ఈ మిషన్ ఫీల్డ్‌లో పరిచర్య కొరకు నిబద్ధత కలిగిన స్థానిక సువార్తికులు కొరకు. ప్రమాదంలో చేతులు, మోకాలు మరియు వెన్నుపాములలో బహుళ పగుళ్లు వచ్చిన బంధ సింగ్ దేవుని దయతో పూర్తిగా కోలుకోవాలని. యువకులు- జోరావర్, గోబి, సాజన్, పాగి మరియు గగన్‌దీప్ చర్చి సేవలలో చురుకుగా పాల్గొనునట్లు. జస్వీర్ సింగ్, జీవన్ సింగ్ మరియు బర్నాత్ సింగ్ సాతాను బంధనాల నుండి విముక్తి చేయబడాలని. సందీప్, కుల్దీప్, ఇంద్రేష్ మరియు రాధేశ్యాం మద్యపాన వ్యసనం నుండి విముక్తి చేయబడాలి. పర్స్ సిల్, ధియల్‌పురా బైగా, తులేవాల్, కొలుకే, గుమ్టి కలాన్, రాజ్‌కర్, అథంపురా, సెల్బారా, గంగార్ మరియు సంద్దు గుర్ద్ గ్రామాలలో సువార్త ప్రకటకు ద్వారాలు తెరువబడునట్లు.

**3**
**ఫిబ్రవరి**
మంగళవారం

*పుట్టిన రోజు*
శ్రీమతి మురుగమ్మల్ ఎస్తేర్ ఆల్బర్ట్ ప్రభాకరన్

## సంగ్రూర్

### గింభాల్ దిలీప్ భాయ్ &బిరాలీ రిటాబెన్

టెర్రస్ మెట్ల మీద నుండి పడి స్పృహ కోల్పోయిన 2 ఏళ్ల బాలుడు ఆర్య కోసం చర్చి పెద్దల ప్రార్థనల ద్వారా తిరిగి స్పృహలోకి వచ్చాడు. మూడు ప్రదేశాలలో విజయవంతంగా నిర్వహించిన క్రిస్మస్ కార్యక్రమాలను బట్టి. గగన్ మరియు సెంగి కుటుంబాలకు ప్రభువు ఒక బిడ్డను ఇచ్చి ఆశీర్వదించాడు. తీవ్రమైన చలి వాతావరణం మధ్య మన విశ్వాసులు మరియు మిషనరీల రక్షణను బట్టి.

క్రిస్మస్ కార్యక్రమాల ద్వారా సువార్త విన్నవారు క్రీస్తుయేసుపై రక్షణాత్మక విశ్వాసంలోకి నడిపించబడాలని. తన కుటుంబాన్ని చర్చికి హాజరుకాకుండా నిరోధించిన గిరీషన్ సింగ్ పశ్చాత్తాపం కొరకు. రజనీ కౌర్, బల్వీత్, గుర్వేంద్రీర్ సింగ్, రాహుల్ మరియు పరంజీత్ కౌర్ యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించడంలో ధైర్యంగా ఉండాలని. ఉబ్బసంతో బాధపడుతున్న భక్తారాం పూర్తి స్వస్థత పొందాలని.

# ఉత్తరాఖండ్

## మల్ధన్‌చూర్

### శిశు పాల్ & అనిత

ఒక కొత్త గ్రామంలో సువార్త ప్రకటించబడింది. జీవన్ కుటుంబం మగబిడ్డతో ఆశీర్వదించబడింది. కాళిదాస్, ధరంబాయి మరియు బన్వరి లాల్ ఒక కంపెనీలో ఉద్యోగాలు పొందారు. పక్షవాతంతో బాధపడుతున్న కాళి శరణ్ స్వస్థత పొందారు.

చర్చి పెద్దల శిక్షణ కార్యక్రమం ఫలభరితంగా జరుగునట్లు. రాంనగర్ ఫీల్డ్‌లో పరిచర్య విస్తరణ కొరకు. ఆస్తా, శారద మరియు ప్రతాప్ సింగ్ దురాత్మ ప్రభావం నుండి విడుదల కొరకు. నేహా కాజల్ మరియు ప్రీత్ కౌర్ లకు సురక్షితమైన ప్రసవం కొరకు. అజయ్, గీత, శారద మరియు సూరజ్ రాజన్ రక్షణ కొరకు.

## రక్షణ యెహోవాదే

ఉత్తరాఖండ్‌లోని బాజ్‌పూర్ మిషన్ ఫీల్డ్‌లోని పన్నఖేడ గ్రామానికి చెందిన లక్ష్మీ దేవి యేసుక్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించి, తన విశ్వాసాన్ని ఒప్పుకుంది. దీనికి కోపించిన ఆమె తల్లి, ఆమెను ఇంటి నుండి వెళ్ళగొట్టింది. ఆ రోజు నుండి ఆమె తల్లి అనారోగ్యానికి గురైంది, మరియు అనేక చికిత్సలు చేయించినప్పటికీ ఆమె కోలుకోలేదు, పైగా ఆమె పరిస్థితి మరింత విషమించింది. చివరకు, ఆమె కోసం ప్రార్థించడానికి మిషనరీ కుటుంబాన్ని పిలిచినప్పుడు, దేవుడు ఆమెకు సంపూర్ణ స్వస్థతను అనుగ్రహించాడు. ఇప్పుడు ఆమె కుటుంబ సభ్యులందరూ యేసుక్రీస్తును అంగీకరించి, సంఘ ఆరాధనలలో పాల్గొంటున్నారు. హల్లెలూయా!

4
ఫిబ్రవరి
బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

*పుట్టిన రోజు*
జెబకుమార్ పెరియసామి

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & కొంకని సుమిత్రాబెన్

మాయాదేవి మరియు రాంబోలి గడ్డి కోస్తున్నప్పుడు చీము ఏర్పడి కంటి ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు ప్రార్థనల ద్వారా వారికి వైద్యం లభించింది. రితి మరియు నాతిక్ అనే కవల పిల్లలు తీవ్రమైన న్యుమోనియా నుండి ప్రభువు అద్భుతంగా స్వస్థతపరిచారు. రేష్మా చాలాకాలంగా బాధపడుతున్న మెదడు వ్యాధి నుండి స్వస్థత పొందినందుకు. కుక్క కాటు నుండి కోలుకున్న సుందర్ లాల్.

విశ్వాసి మనువు మరియు శివానీ తగిన జీవిత భాగస్వాములను కనుగొనగలగడం కోసం. బన్నక్డా చర్చిలో ఆరాధనకు హాజరుకాకుండా విశ్వాసులను నిరోధించే మతఛాందసవాదుల పశ్చాత్తాపం కొరకు. సంతానం లేకుండా ఉండి తన బంధువు కుమార్తె జగదీప్ కౌర్‌ను తన సొంత బిడ్డగా దత్తత తీసుకున్న బన్సో కౌర్; ఆమె పెరిగి సత్యాన్ని కనుగొన్నప్పుడు, ఆమె దానిని అంగీకరించలేక  దారితప్పింది, ఆమె దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు దుఃఖం కలిగించింది. ప్రభువు ఆమె హృదయాన్ని స్వస్థపరచాలని ప్రార్థించండి.

# హర్యానా

## ఫతేహాబాద్

### డేవిడ్ & జెబా గ్రేస్

ఆరుగురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా స్వీకరించారు. క్రిస్మస్ కార్యక్రమాలు ఐదు ప్రాంతాలలో ప్రశాంతంగా జరిగాయి. కరణ్‌జీత్ దగ్గు మరియు గొంతు ఇన్ఫెక్షన్ నుండి స్వస్థత పొందాడు. బీహార్ నుండి వలస కార్మికురాలు మరియు మా కొత్త పరిచయస్తురాలు సరస్వతి గర్భం దాల్చి స్కాన్ కోసం వెళ్ళినప్పుడు, ఆమె ఆధార్ కార్డును చూపించలేకపోయినందున మొదట తిరస్కరించారు. విశ్వాసుల జోక్యం మరియు ప్రార్థన కారణంగా, ఆసుపత్రి స్కాన్ తీసుకోవడానికి అంగీకరించింది, ఇది ఆమెకు చాలా ఉపశమనం కలిగించింది.

పక్షవాతంతో బాధపడుతున్న సంషార్ పూర్తిగా స్వస్థత పొందాలని. హిస్రావన్ కలాన్, బాటియా కాలనీ, కసంబి మరియు జామ్సాల్ గ్రామాలలో చర్చిల నిర్మాణానికి తగిన భూమి కొరకు. సరోజ్, బబిత మరియు రాజేంద్రన్ ఎదుర్కొంటున్న కుటుంబ సమస్యలు పరిష్కరించబడి, వారు శాంతిని అనుభవించాలని. జీతు మరియు ధీనా తగిన జీవిత భాగస్వాముల ను కనుగొనాలి. పాటలిదబార్, ధారియాపూర్ మరియు డింగ్మండిలలో అనేకులను ప్రభువు వద్దకు తీసుకురావాలి. మన మిషనరీ జెబా గ్రేస్ సురక్షితమైన ప్రసవం కొరకు.

**5**
**ఫిబ్రవరి**
గురువారం

*పుట్టిన రోజు*

శ్రీమతి అర్పుతం సెల్వి విజయ్, దైవనాయగం శామ్యుల్,
శ్రీమతి అనుగమి ఎక్కా జహర్ సాయి

## పెహోవా

### భోర్సత్ బాబుభాయ్ &
### జాదవ్ సరస్వతి బహెన్

నడవలేని స్థితిలో ఉన్న ఏడేళ్ల ఎలీజా ప్రార్థనల ద్వారా స్వస్థత పొందింది. షకీల్ మరియు అభిషేక్ మంచి ఉద్యోగాలు పొందుకున్నారు. క్రిస్మస్ కార్యక్రమాన్ని ఆరు చోట్ల ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాము. చాలామంది కార్యక్రమానికి హాజరై యేసుక్రీస్తు శుభవార్త విన్నారు.

కాజోల్ కుటుంబంలో శాంతి నెలకొనాలి. ద్వారం పడి వెన్నెముక గాయపడిన చర్చి పెద్ద పరంజీత్ పూర్తిగా కోలుకోవాలని. పంజాబి, కత్రి మరియు బనియా ప్రజా సమూహాల గ్రామాలలో పరిచర్యకు ప్రభువు తలుపులు తెరుచునట్లు. ధనియా, సుల్తానియా మరియు కర్కా గ్రామాల ప్రజలు ప్రభువైన యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించునట్లు.

## జీవన్ నగర్

### అలియాకిం జెనా & దీపికా రేఖా పానీ

పోలీసు శాఖ సహాయంతో మందిదబలి ప్రాంతంలో క్రిస్మస్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. గుమ్హార్, పాల్మిగి, నాయక్, మజ్బిసిక్, పాజిగర్, సమర్ మరియు ఆడ్ రాజ్‌పుత్ ప్రజా సమూహాలలో సువార్త కోసం ద్వారాలు తెరువబడినందుకు. ప్రార్థనల ద్వారా నోటి క్యాన్సర్ నుండి కోలుకుంటున్న సమర్ ప్రజా సమూహానికి చెందిన జాషా సింగ్.

కొత్తగా చర్చికి వస్తున్న రబిందర్ కుటుంబంలో సమస్యలు పరిష్కరించబడాలని మరియు ప్రభువు కుటుంబంలో ఐక్యతను ప్రసాదించాలని. దురాత్మ ప్రభావంలో ఉన్న కాంధ విముక్తి పొందాలని. విశ్వాసుల ఆధ్యాత్మిక శిక్షణ చాలా ఫలాలను ఇవ్వాలని. టిబి చికిత్స పొందుతున్న మా మిషనరీ దీపిక జెనా పూర్తి స్వస్థత పొందాలని.

## దేవునికి అసాధ్యమైనది ఏదీ లేదు

గుజరాత్‌లోని మోస్హా మిషన్ ఫీల్డ్‌లో మరొక మత సమూహం వారు ఐదు రోజుల సదస్సును ఏర్పాటు చేశారు, మరియు పందిరి వేసే పని వేగంగా జరుగుతోంది. ఆ సమయంలో, అటుగా వెళ్తున్న మా సంఘ పెద్ద ఈ విషయం విని, ఆ సమావేశం జరగకుండా దేవుడు ఆపాలని తీవ్రంగా ప్రార్థించాడు. సమావేశం జరగడానికి ముందురోజు, భారీ వర్షంతో కూడిన తుఫాను వచ్చి, సమావేశం కోసం వేసిన స్తంభాలను మరియు పెద్ద పందిళ్లను పూర్తిగా ధ్వంసం చేసింది. ఫలితంగా, వారు సమావేశాన్ని నిర్వహించలేక రద్దు చేసుకున్నారు. దేవునికి మహిమ కలుగును గాక!

**6**
**ఫిబ్రవరి**
శుక్రవారం

*పుట్టిన రోజు*
శ్రీమతి పెట్రీషియా తమిళ్ సెల్వి కుమార్, హమోం నబసింగ్

# రాజస్థాన్

## ఖేర్వాడ

### కెనోజ్ స్టాన్లీ & ఇన్బరాజ్

రెండు కాళ్లలో రక్తం గడ్డ కట్టడం వల్ల నడవడానికి ఇబ్బంది పడుతున్న ప్రేమ్ అనే చిన్న పిల్లవాడు ప్రార్థన మరియు వైద్యం ద్వారా కోలుకుంటున్నాడు. పీడకలల వల్ల నిద్రలేని రాత్రులతో బాధపడుతున్న కైలేష్ బాయికి ప్రార్థనల ద్వారా వైద్యం మరియు శాంతి లభించాయి. సుశీల మూర్ఛ నుండి పొందిన పూర్తి స్వస్థతను బట్టి. నిష్ బెన్ గుండె సంబంధిత వ్యాధుల నుండి మరియు కైలేష్ బాయికి ఎయిడ్స్ కోలుకుంటున్నందుకు. దెయ్యాల దాడుల కారణంగా తరచుగా అనారోగ్యానికి గురయ్యే కలుబాయికి ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది మరియు అతని ఎండిపోయిన బోర్‌వెల్ పంపు పునరుద్ధరించబడి మళ్ళీ నీరు ఇవ్వడం ప్రారంభించింది.

మరణశయ్యపై ఉన్న పార్వతి బెన్‌కు మరియు నడవలేని మున్నా బెన్‌కు దైవిక స్వస్థత చేకూరాలని. వెడ ప్రాంతంలో పుండుతో బాధపడుతున్న వాలి బెన్‌కు మరియు దయ్యాల దాడి తర్వాత గొంతు కోల్పోయిన లీలా బెన్‌కు విముక్తి మరియు పునరుద్ధరణ లభించాలని. కొనసాగుతున్న హింస కారణంగా చర్చికి హాజరు కావడానికి భయపడుతున్న నవకేద ప్రాంతంలోని విశ్వాసులు ధైర్యంతో బలపడాలని. లీనా బెన్, నిర్మా బెన్ మరియు హాజీ బెన్ ప్రభువు ఇచ్చిన వారసత్వాన్ని పొందాలని. లక్ష్మణ్ బాయి మరియు అనిల్ బాయి అప్పుల భారం నుండి విముక్తి పొందాలని. పాలిచా ఆరాధన సేవకు అంతరాయం కలిగిస్తున్న వారి పశ్చాత్తాపం కొరకు.

## విజయశీలుడైన రాజు

జమ్మూ కాశ్మీర్‌లోని రాంనగర్ ప్రాంతంలో పరిచర్య చేస్తున్న మా మిషనరీ జాన్ ఎజుంగ్ కుటుంబం డిసెంబర్ నెలలో వివిధ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంది. క్రీస్తును ఎరుగని వారి కోసం తప్పినాల్ గ్రామంలో క్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని వారు ప్రణాళిక వేసుకుని, ప్రజలను ఆహ్వానించడానికి ప్రతి గ్రామానికి వెళ్లారు. డిసెంబర్ 22వ తేదీన, మిషనరీకి అకస్మాత్తుగా ముఖ పక్షవాతం వచ్చి చాలా బలహీనపడ్డాడు. ఇది క్రిస్మస్ కార్యక్రమాన్ని ఆపడానికి సాతాను పన్నిన పన్నాగం అని గ్రహించి, మా మిషనరీ తీవ్రంగా ప్రార్థించి, ప్రణాళిక ప్రకారం క్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహించాడు. వారు 30 మంది వస్తారని ఆశించగా, సుమారు 100 మంది హాజరై, క్రీస్తు సువార్తను ఆసక్తిగా విన్నారు. దేవునికి మహిమ కలుగును గాక! ప్రస్తుతం మా మిషనరీ వైద్య చికిత్స పొందుతున్నారు. ఆయన సంపూర్ణ స్వస్థత కోసం ప్రార్థిద్దాం.

7
ఫిబ్రవరి
శనివారం

*పుట్టిన రోజు*

కె. దురైసామి ఫ్రాన్సిస్, ప్రశాంత్ మీసాల, శ్రీమతి పద్మావతి నారాయణ్ నాయక్, శ్రీమతి ధనపుష్పం అరుల్‌రాజ్, శ్రీమతి హెలెన్ మరియం అరవింద్

# ఢిల్లీ

## పట్పార్‌గంజ్

### జాన్ డేవిడ్సన్ & ఎస్తేర్

కళ్యాణ్‌పురి ప్రాంతంలో నిర్వహించిన నూతన సంవత్సర సేవకు స్థానిక కౌన్సిలర్ మరియు 70 మంది హాజరై సువార్తను విన్నారు. దేవుని కృపతో రోహిణి ప్రాంతంలోని హెచ్ఐవి-బాధిత తల్లిదండ్రులు మరియు పిల్లల సువార్త కూడిక హాజరై సువార్తను విన్నారు. గత సంవత్సరం విశ్వాసులు ఒక రోజంతా ఉపవాసం మరియు కృతజ్ఞతా స్తుతులు చెల్లించడానికి సమావేశమైనందున పొందిన అన్ని ఆశీర్వాదాలు మరియు మంచితనంను బట్టి. ఈ చలి కాలంలో మన మిషనరీలు మరియు విశ్వాసులపై ప్రభువు రక్షణను బట్టి.

కళ్యాణ్‌పురి ప్రాంతంలో పిల్లల బైబిల్ క్లబ్ స్థాపించబడాలని. సజ్వాన్‌నగర్ ప్రాంతంలోని హింసలను ఎదుర్కొంటున్న విశ్వాసులు స్థిరంగా ఉండటానికి మరియు వారి విశ్వాసంలో నిరుత్సాహపడకుండా ఉండటానికి. గర్భాశయంలో కణితితో బాధపడుతున్న సుమన్ స్వస్థత పొందాలని. సన్నీ విల్సన్ మరియు మధియలగన్ రక్షణ కొరకు. రాబోయే పిల్లల శిబిరం, యువజన శిబిరం మరియు మహిళల ప్రత్యేక సమావేశం ప్రభువు మార్గదర్శకత్వంలో విజయవంతంగా నిర్వహించబడాలని.

# ఉత్తర ప్రదేశ్

## పోఖ్రాయాన్

### శాంత కుమార్ & జిన్సీ

పోఖ్రాయాన్, దేవిపూర్, బార్గావ, మాన్పా, పరోర్, కిరియన్‌పూర్ మరియు బిబ్రి చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ కార్యక్రమాలకు అనేక మంది హాజరై సువార్తను విన్నారు. క్రిస్మస్ వేడుకలను సులభతరం చేయడానికి పోఖ్రాయాన్ చర్చికి రహదారిని ఏర్పాటు చేసిన స్థానిక పరిపాలనను బట్టి. దేవుని దయతో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్చిలలో అన్ని క్రిస్మస్ కార్యక్రమాలు మరియు సేవలు సజావుగా జరుగుతున్నాయి.

తప్పిపోయి, జాడ తెలియని దేవిపూర్ గ్రామానికి చెందిన సామ్యూల్ సురక్షితంగా తన గ్రామానికి తిరిగి రావాలని. మా మిషన్ ఫీల్డ్ అంతటా ఉన్న అన్ని చర్చిలలో నిఘా కెమెరాలు ఏర్పాటు చేయబడాలని. ప్రస్తుతం మరమ్మతులో ఉన్న ఫీల్డ్ జీప్ నిర్వహణ విజయవంతంగా జరగాలని మరియు పరిచర్య ప్రయోజనాల కోసం సమర్థవంతంగా పనిచేయాలని. పోఖ్రాయాన్ మరియు కిరియన్‌పూర్ ఫీల్డ్‌లలోని పిల్లల ఆధ్యాత్మిక మరియు విద్యా వృద్ధి కోసం. చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమం, స్థానిక సువార్తికుల శిక్షణ, యువత మరియు మహిళల సమావేశాలు సమృద్ధిగా ఆధ్యాత్మిక ఫలాలను ఇవ్వడానికి. స్థానిక చర్చికి అనుబంధంగా ఒక శిక్షణా కేంద్రం నిర్మించబడాలని మరియు స్థానిక అధికారుల నుండి అవసరమైన అనుమతులతో పాటు నిధులను సేకరించాలని.

**8**
**ఫిబ్రవరి**
ఆదివారం

***పుట్టిన రోజు***

సిబి సెల్విన్ శ్యాం, శ్రీమతి గవిట్ సవితాబెన్ రస్యాభాయ్, శ్రీమతి రేఖా చంపియా

## సికంద్రా

### వసావ పచియా భాయ్ & సవితాబెన్

మా ఆరాధన సేవలో క్రమం తప్పకుండా పాల్గొనే మరియు కొత్త పరిచయమైన మమత మానసికరుగ్మత నుండి స్వస్థత పొందింది. క్రిస్మస్ కార్యక్రమం రెండుచోట్ల ఎటువంటి ఆటంకాలు లేకుండా నిర్వహించబడింది. ఆరేళ్ల బాలుడు ప్రమదేవ్ విజయవంతమైన శస్త్రచికిత్స చేయించుకున్నాడు. విశ్వాసులు తమ గ్రామాలలో ప్రభువుకు సాక్ష్యమిచ్చే జీవితాన్ని గడపడానికి జాగ్రత్త తీసుకుంటున్నారు.

మతమార్పిడి చట్టం మన విశ్వాసుల జీవితాలపై ఎటువంటి ప్రతికూల ప్రభావం చూపకూడదని. సత్వతి, కుట్టి, ఊనం మరియు పూజ రక్షణ కొరకు. చర్చి పెద్దలు మరియు విశ్వాసులు మిషన్ కార్యకలాపాల్లో ఉత్సాహంగా పాల్గొనాలి. రాగేంద్ర, హిమాన్షి, దీక్ష, శివాని మరియు స్నేహ తగిన జీవిత భాగస్వాములను పొందుకునేటట్లు. వ్యక్తిగత సువార్త ప్రచారం ద్వారా మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రేమతో చాలామంది తాకబడునట్లు.

# మధ్యప్రదేశ్

## ఖల్వా / ఖాండ్వా

### ఐజాక్ & సీత

17 గ్రామాలలో నిర్వహించిన వివిధ క్రిస్మస్ కార్యక్రమాల ద్వారా సువార్తను వినడానికి అవకాశం పొందిన అనేక మంది ప్రజలు. మూడు సంవత్సరాలకు పైగా టిబితో బాధపడుతున్న దిలీప్, క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించిన తర్వాత అద్భుత స్వస్థతను పొందాడు. విశ్వాసం కోసం హింసను ఎదుర్కొన్నప్పటికీ, క్రీస్తు యేసులో రక్షింపబడిన ఆరుగురు వ్యక్తులు. ప్రార్థనల ద్వారా మూత్రపిండాల్లో రాళ్లు మరియు గర్భాశయంలో వాపు నుండి స్వస్థత పొందిన పర్మిలా.

గత మూడు నెలలుగా సువార్తను వ్యతిరేకిస్తూ పరిచర్యకు, మిషన్ కార్యకర్తలకు ఆటంకం కలిగిస్తున్న వారి పశ్చాత్తాపం కోసం. వివిధ వ్యాధులతో బాధపడుతున్న మిస్రిమాజీకి స్వస్థత చేకూరాలని. మూడు సంవత్సరాలుగా పిల్లల వరం కోసం ప్రార్థనాపూర్వకంగా ఎదురుచూస్తున్న సుగంధికి ప్రభువు ఆశీర్వాదం లభించాలని. రాంచంద్, గులాబ్, మంగళ్ మరియు సోమ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలని. పంటలు సరిగా లేకపోవడం, పశువులు పెరగకపోవడం వల్ల బాధపడుతున్న మన విశ్వాసి అమర్‌సింగ్ కుటుంబానికి ప్రభువు దయ కలగాలని, తద్వారా వారికి పురోగతి లభించాలని.

9
ఫిబ్రవరి
సోమవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి జెసింత జోహన్న రామముని ప్రశాంత్, శ్రీమతి దీనకుమారి బెబర్త ఆషాప్రాప్త, శ్రీమతి దుర్గాదేవి రూత్ మేరి శంకర్

## గుణ

### సతీష్ టి & షర్మిల ఎ

నడవలేని స్థితిలో ఉన్న తుక్రామ్ బరేలా కొరకు విశ్వాసులు ప్రార్థించగా ఆమె దైవీక స్వస్థత పొందినందుకు. ప్రార్థన ద్వారా కృష్ణ బరేలా తన కంటి చూపును తిరిగి పొందుకుంది. కొత్త గ్రామమైన లుకార్పురాలో సువార్త ప్రకటించబడింది. స్వచ్ఛంద సేవకులుగా మా పరిచర్యలో చేరిన అమాచియా బరేలా మరియు మొక్కం సింగ్‌ను బట్టి. విశ్వాసుల ఆధ్యాత్మిక సమావేశానికి హాజరైన కేపి బరేలా, తన పాపాలకు ఒప్పుకోలు పొంది, పశ్చాత్తాపపడి, క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించడానికి. మైగ్రేన్ తలనొప్పి నుండి స్వస్థత పొందిన నితేష్ బరేలా.

కొత్త విశ్వాసులు తమ విశ్వాసంలో లోతుగా పాతుకుపోవడానికి. గ్రామంలోని విశ్వాసులను బెదిరించిన మాంత్రికుల పశ్చాత్తాపం కొరకు. మద్యం బానిసత్వంలో ఉండి తన కుటుంబాన్ని నిర్లక్ష్యం చేస్తున్న జోక్ బరేలా ప్రభువు వైపు తిరగడానికి. పక్షవాతం కారణంగా నడవలేని సప్పత్ బాయి స్వస్థత పొందడానికి. సువార్తను వ్యతిరేకించే కట్టి గ్రామ ప్రజలు మన ప్రభువు ప్రేమను అనుభవించడానికి. ఈ ప్రాంతంలో చర్చిలను పాడుచేయాలనే లక్ష్యంతో సువార్తను వ్యతిరేకించే వారి కొరకు. సోనీ బాయి మరియు శాంతిని బాయి పిల్లలతో ఆశీర్వదించబడటానికి. సాలయు గ్రామంలో కొత్త ఆరాధన సేవను ప్రారంభించడానికి.

## ధర్

### సంతు మరాండీ & రాఖీ మర్డి

మన కొత్త విశ్వాసి రాంధీ బాయి నిజాయితీ గల సువార్త కృషి కారణంగా 23 మంది కొత్తవారు ఆరాధన సేవకు హాజరవుతున్నారు. అమల్జీమాలో జీసస్ చిత్రం ప్రదర్శించబడింది. ఐదు ప్రదేశాలలో రాత్రి ప్రార్థన సమావేశాలు ఎటువంటి ఆటంకం లేకుండా జరిగాయి. విశ్వాసులందరూ, వారి కుటుంబాలతో సహా నూతన సంవత్సర ఆరాధన సేవలో పాల్గొన్నారు.

మన విశ్వాసులు ధైర్యంగా సువార్తను ప్రకటించాలి. కైలాష్ మరియు జామ్నియా కుటుంబాలు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా స్వీకరించాలి. తన కాలేయ క్యాన్సర్‌కు ప్రతి నెలా రూ. 18,000 ఖర్చు చేసే కాజి స్వస్థత పొందాలి. బకీరత్ మరియు ప్రేమానంద్ మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలి. యేసు చిత్రం, రాత్రి ప్రార్థన సమావేశాలు, అన్వేషకుల శిబిరం మరియు ఔట్రీచ్ పరిచర్య చూసిన చాలామంది యేసుక్రీస్తు ప్రేమతో తాకబడతారు.

**10**
**ఫిబ్రవరి**
మంగళవారం

*పుట్టిన రోజు*
ఎ. సాలోమోన్

# అస్సాం

## గోగముఖ్ / ధాఖువాకన

### డెన్సింగ్ జాస్మిన్ కవిత

ఉపవాస ప్రార్థనకు హాజరైన తర్వాత అపెండిసైటిస్ నుండి స్వస్థత పొంది మంచి ఉద్యోగం సంపాదించిన నూతన విశ్వాసి నీరోజ. ప్రార్థనలకు ప్రతిస్పందనగా మూత్రపిండాల వ్యాధి మరియు కాళ్ళలో వాపు నుండి స్వస్థత పొందిన కియాన్జోతి. పూర్తి స్కాలర్‌షిప్‌తో చెన్నైలోని లా కాలేజీలో సీటు పొందిన మా విశ్వాసుల కుమార్తె బోర్డమల్లి. క్రిస్మస్ సీజన్‌లో సువార్తికులు మరియు విశ్వాసులపై ప్రభువు రక్షణను బట్టి. సువార్తను వ్యతిరేకించేవారు మా పరిచర్య మరియు కార్యక్రమాలను అడ్డుకోవడానికి ప్రయత్నించినప్పటికీ ఎటువంటి ఆటంకం లేకుండా పరిచర్య కొనసాగుతుంది.

రాహుల్ పెగు మరియు బేబీ మిల్లికి తీవ్రమైన కడుపు నొప్పి మరియు భయం నుండి విముక్తి లభించాలని. లంగేశ్వరి మరియు జయ దైత్ మూర్ఛ మరియు కడుపులో వ్యాధి నుండి స్వస్థత పొందాలని. నాయకి సుక్రాంగ్‌కు సంతానం కొరకు. నిర్మల డోల్ మరియు అనితా పెగు సురక్షిత ప్రసవం కొరకు. ముక్త డోలా దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందాలని. జామ్లింగ్, న్యూ టెకా, టెకాబామ్, సిమోన్సబరి, పైకుంధుర్ మరియు లక్కీపుథార్ గ్రామాలలో సువార్త కోసం ప్రభువు ద్వారాలు తెరచునట్లు. గోఖ్‌పూర్ ఫీల్డ్‌లో ఉన్న వ్యతిరేకత ఆగిపోవాలని మరియు ఈ ప్రాంతంలో శాంతి మరియు ఆధ్యాత్మిక వృద్ధి చెందాలని.

## మజులి

### ఎలియా చంద్రన్ & ఎమి అనంతి

పుష్పమిలి క్రీస్తును తన వ్యక్తిగత రక్షకుడిగా అంగీకరించింది. రెండు గ్రామాలలో నిర్వహించిన క్రిస్మస్ కార్యక్రమంలో 70 మందికి పైగా పాల్గొని సువార్త విన్నారు. తీవ్రమైన చలి మధ్య విశ్వాసులు కరోల్స్‌లో క్రిస్మస్ మరియు నూతన సంవత్సర సేవలలో పాల్గొన్నారు. మన విశ్వాసులు మరియు సువార్తికులకు ప్రభువు రక్షణను బట్టి.

ఐదు సంవత్సరాలుగా పిల్లల కోసం హృదయపూర్వకంగా ప్రయత్నిస్తున్న ఒనిత మిలి కోసం. సంజి గులి కుటుంబం తమ క్రైస్తవ విశ్వాసాన్ని తమ సమాజంలో బహిరంగంగా ప్రకటించడంలో ధైర్యంగా ఉండటానికి. ఒంగల్ మిలి భార్య రక్షణ కొరకు. 10వ మరియు 12వ తరగతి బోర్డు పరీక్షలు రాస్తున్న మన విశ్వాసుల పిల్లలు సిద్ధపాటు కొరకు.

**11**
**ఫిబ్రవరి**
బుధవారం

ఉపవాస
ప్రార్థన దినం

*పుట్టిన రోజు*
బినయకుమార్ గురు, ఇబలాలె పమె

## సిలాపత్తర్

### గోండ్ దేవు విశ్రాం &
### రంధే నైనాబే దేవ్‌జీభాయ్

అర్చిబతర్ మరియు లానాబోర్గురి గ్రామాలలో ఆధ్యాత్మిక కరపత్రాలను పంపిణీ చేయగలిగాము. సీతల్మారి గ్రామంలో నిర్వహించిన అన్వేషకుల శిబిరంలో ఇరవై మంది ఆసక్తిగా పాల్గొన్నారు. సీతల్మారి గ్రామంలో చర్చి నిర్మాణం ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి కావడానికి.

విశ్వాసులు తమ విశ్వాసంలో పాతుకుపోయి క్రీస్తు సాక్షులుగా జీవించడానికి. మా కొత్త పరిచయస్తుల ం-మోను పెగు, పిదేశ్వర్, కృష్ణ గాండో, రాజేంద్ర గుతుమ్ మరియు బాబా డోలే-క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకుడిగా హృదయపూర్వకంగా అంగీకరించడానికి. మా మిషనరీ తల్లి కామెర్లు నుండి పూర్తిగా కోలుకోవాలని.

## బీహార్

## మురలీగంజ్

### జీవానందన్ & జోసెఫిన్ షీబా

మన కొత్త విశ్వాసి బిపిన్ చాలామందికి సువార్తను పంచుకుంటున్నాడు మరియు వారి కోసం ప్రార్థిస్తున్నాడు. ప్రవీణ్ స్వచ్ఛంద సేవకుడిగా సేవ చేయడానికి ఆసక్తి చూపుతున్నాడు. బిస్కో మరియు రవీంద్ర దురాత్మ ప్రభావం నుండి విముక్తి పొందారు. వైద్యులు చెప్పినట్లుగా కణితి కారణంగా దృష్టి కోల్పోతుందని భయపడిన లీలా దేవి ప్రార్థనల ద్వారా తన కంటికి రక్షణ పొందింది. దేవుని కృపతో ఎటువంటి అడ్డంకులు లేకుండా అన్ని గ్రామాలలో సువార్త ప్రకటించబడింది.

విశ్వాసంలో వెనుకబడిన అరుణ్, లలిత్, ఇందిరజిత్, జితేందర్ మరియు సోహన్ మరియు వారి కుటుంబాలు తిరిగి ప్రభువు వైపు తిరగాలి. మధిలేష్ కుమార్ మంచి ఉద్యోగం పొందగలగాలి. కాజల్ కుమారి భర్త మద్యపాన వ్యసనం నుండి విముక్తి పొందాలి. వారి కుటుంబానికి వారసత్వ బహుమతిని ప్రభువు దయచేయునట్లు.

## కాపాడువాడైన దేవుడు కునుకడు, నిద్రపోడు

గుజరాత్‌లోని కౌంట్ మిషన్ ఫీల్డ్‌లోని చిక్కల్ గ్రామానికి చెందిన మా కొత్త విశ్వాసి శ్రీమతి సురేష్ బైన్ ఆటో రిక్షాలో ప్రయాణిస్తుండగా, డ్రైవర్‌తో పాటు మరో నలుగురు ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నించారు. కానీ సురేష్ బైన్ ధైర్యంగా, "జీవముగల దేవుడు నాతో ఉన్నాడు; నా ప్రభువు నన్ను రక్షిస్తాడు!" అని గట్టిగా కేకలు వేసింది. వెంటనే వారి హృదయాలలో భయం పట్టుకుంది, వారందరూ పారిపోయారు. శ్రీమతి సురేష్ దేవుడిని మహిమపరుస్తూ తన సాక్ష్యాన్ని పంచుకున్నారు, ప్రభువైన యేసు తానే తనను రక్షించారని చెప్పారు. హల్లెలూయా!

**12**
**ఫిబ్రవరి**
గురువారం

*పుట్టిన రోజు*
రొంజయ్ నర్జారీ

# జార్ఖండ్

## పథర్గామ

### క్రిషన్ కుమార్ & శాంతి లాల్

మన విశ్వాసి కిరణ్ దేవి మరియు ఆమె పిల్లలను వారి మంచం కింద పడుకున్న విష సర్పం నుండి ఆయన అద్భుతమైన రక్షణను బట్టి. కాట్పత్రియ గ్రామంలో నిర్వహించిన మూడు రోజుల ఉపవాస ప్రార్థనలో పాల్గొని ప్రభువులో బలపడిన అనేక మంది విశ్వాసులు. క్రిస్మస్ కార్యక్రమానికి హాజరై సువార్త విన్న వంద మందికి పైగా గ్రామస్తులు. చర్చి ఆరాధన సేవకు హాజరు కావడం ప్రారంభించిన దాదాపు 21 మంది కొత్త వ్యక్తులు.

అశోక్ రవిదాస్‌కు నిరంతర దగ్గు నుండి స్వస్థత చేకూరాలని. ఆరేళ్ల మనీష్ కిడ్నీ వ్యాధి నుండి, డెబ్లు మక్డోష్ కిడ్నీ రాళ్ల నుండి, మీనా దేవి కిడ్నీలో రాళ్ల నుండి, పార్వతీ దేవి, రేవతి దేవి మరియు కుముంతిరా దేవి మోకాలి నొప్పి నుండి కోలుకోవాలని. కడుపులో వాపుతో బాధపడుతున్న పవందాస్ కు స్వస్థత చేకూరాలని. ప్రదీప్ కుటుంబానికి సంతానం కొరకు. సిక్కర మరియు సింగడి గ్రామాలలో సువార్త పనిని అడ్డుకునేవారు పశ్చాత్తాపపడి మన ప్రభువు ప్రేమను అనుభవించాలని.

## తీన్‌పహాడ్

### నెహెమియా & అనామికా పెగు

మా మిషనరీ కుమారుడు ఇసాంబూబే మూర్ఛ వ్యాధి నుండి స్వస్థత పొందినందుకు. మా విశ్వాసి దిథేరియా గుజార్ ఆటో ప్రమాదం నుండి మరియు మా మిషనరీ ద్విచక్ర వాహన ప్రమాదం నుండి స్వస్థత పొందినందుకు. మా విశ్వాసి అనిల్ ముండా మరియు అతని బంధువులపై దాఖలు చేయబడిన తప్పుడు భూమి కేసును ఉపసంహరించుకున్నందుకు, అది ప్రార్థన ద్వారా పరిష్కరించబడినందుకు. క్రిస్మస్ కార్యక్రమాల ద్వారా అనేకమందితో సువార్తను పంచుకోవడానికి లభించిన అపారమైన అవకాశంను బట్టి.

తన మోటార్ సైకిల్ పోగొట్టుకున్న కారణంగా తీవ్ర నిరుత్సాహానికి గురైన రామ్‌దేవ్ ముండా ప్రభువుచేత ఓదార్చబడాలని మరియు దొంగిలించబడిన వాహనాన్ని ఎలాగైనా తిరిగి పొందాలని. హరిబాల్ కల్కో కుటుంబ సమస్యలు పరిష్కరించబడాలని మరియు అతని ఇంట్లో శాంతి నెలకొనాలని. కడుపు నొప్పి నుండి రియా మింజ్ మరియు వెన్నునొప్పి నుండి నికుల్సా స్వస్థత పొందాలని. నూతన సంవత్సరంలో మన సువార్తికులు చేపట్టిన మిషనల్ ప్రయత్నాలు సమృద్ధిగా ఫలించాలని.

## 13 ఫిబ్రవరి
శుక్రవారం

*పుట్టిన రోజు*

శ్రీమతి స్టెల్లా ప్రభుదాస్, సంజీబ్ కుమార్ ఆండ్రప్,
శ్రీమతి కంపుంగ్ తబ చుచావ్, వయోలెట్ హన్స్డా,
శ్రీమతి గుర్‌ప్రీత్ కౌర్ కుల్దీప్ సింగ్

## మాల్టో యూత్ మినిస్ట్రీ

### గాడ్విన్ కిరుబాగరన్ & ప్రభా కమలి

ఈ ప్రాంతంలో నిర్వహించిన యువజన సమావేశంలో 113 మంది యువకులు రక్షణ పొందారు. 24 మంది వ్యక్తులు పూర్తికాల పరిచర్యకు తమ జీవితాలను అంకితం చేసుకున్నారు. నిర్వహించిన లేఖన పోటీలలో 500 మందికి పైగా యువకులు పాల్గొన్నారు. గత జూన్ 2025 లో తన చేతిలో పగుళ్లు ఏర్పడి తీవ్రమైన గాయాన్ని ఎదుర్కొన్న మా మిషనరీ గాడ్విన్ బాగా కోలుకున్నాడు మరియు ఇప్పుడు దేవుని కృప ద్వారా సంగీత వాయిద్యాలను వాయించడానికి, కంప్యూటర్‌లో డిజైన్ చేయడానికి మరియు పని చేయగల్గడానికి.

లఘు చిత్రాలు, ఆధ్యాత్మిక కరపత్రాలు మరియు మాధ్యమాల ద్వారా యువతను ప్రత్యేకంగా చేరుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు వారిని క్రీస్తు వైపు నడిపించడంలో ఫలవంతంగా ఉండేందుకు. లఘు చిత్రాలు వీడియోగ్రఫీ, మొదటి కమ్యూనియన్ కోసం సామాగ్రి తయారీ, యువత ప్రార్థన కూడికల కోసం బైబిల్ అధ్యయన సహాయాలు మరియు పాటల పుస్తకాల పునర్ముద్రణలో కొనసాగుతున్న పనులు త్వరలో పూర్తవునట్లు.

## గంగుపడ మిరాకిల్ గర్ల్స్ హాస్టల్

### ఎవెలిన్ పాకియా, సావిత్రి డి.

